


# మనం

చిత్తూరు । తిరుపతి

మంగళవారం 10 మార్చి 2026

4 పేజీలు





# కుటుంబ వ్యవస్థకు మూలస్తంభం మహిళ






- టీటీడీ జేఈవో (విద్య, వైద్యం) డా. ఎ. శరత్
- 32 మంది మహిళా ఉద్యోగులకు పద్మావతి అవార్డులు
- మహతి కళాక్షేత్రంలో ఘనంగా అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలు

తిరుపతి(టిటిడి), మార్చి 09,మనం న్యూస్:భారతీయ కుటుంబ వ్యవస్థకు మహిళ మూలస్తంభమని, పండితులకు వేదం ఎంత పవిత్రమో గృహాలకు గృహలక్ష్మి అంతే పవిత్రమని టీటీడీ జేఈవో (విద్య, వైద్యం) డా. ఎ. శరత్ పేర్కొన్నారు. టీటీడీ ఆధ్వర్యంలో సోమవారం తిరుపతిలోని మహతి కళాక్షేత్రంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా జేఈవో మాట్లాడుతూ కుటుంబ నిర్మాణం, సమాజ అభివృద్ధి, దేశ ప్రగతిలో మహిళల పాత్ర అత్యంత కీలకమన్నారు. ప్రతి మనిషికి తల్లి మొదటి గురువని, పిల్లలకు ధర్మం, సంస్కారం, విలువలు నేర్పేది తల్లేనని తెలిపారు. తల్లి సద్గుణవంతురాలైతే కుటుంబం సుస్థిరంగా ఉంటుందని, కుటుంబం బాగుంటే సమాజం శాంతియుతంగా అభివృద్ధి చెందుతుందని చెప్పారు. సమాజం అభివృద్ధి చెందితే రాష్ట్రం, దేశం కూడా ప్రగతి మార్గంలో ముందుకు సాగుతాయని అన్నారు. మహిళలు కుటుంబానికి మాత్రమే కాకుండా సమాజానికి కూడా మార్గదర్శకులుగా నిలుస్తారని వివరించారు.టీటీడీ బోర్డు సభ్యురాలు శ్రీమతి పనబాక లక్ష్మి మాట్లాడుతూ, సనాతన ధర్మంలో మహిళకు అత్యున్నత స్థానం కల్పించబడిందన్నారు. స్త్రీని దేవతగా పూజించే సంప్రదాయం భారతదేశానికి ప్రత్యేకమని తెలిపారు. మహిళలు విద్యావంతులైతే కుటుంబం, సమాజం అభివృద్ధి చెందుతాయని చెప్పారు. నేటి కాలంలో మహిళలు అన్ని రంగాల్లో తమ ప్రతిభను చాటుకుంటూ సమాజ పురోగతికి తోడ్పడుతున్నారని పేర్కొన్నారు.న్యూఢిల్లీకి చెందిన మిత్రావక్ మరియు డిజిటల్ మహిళ ప్రైవేట్ లిమిటెడ్ సీఈవో శ్రీమతి ఆశ్లేష మాట్లాడుతూ, మహిళల్లో అపారమైన శక్తి, చైతన్యం నిక్షిప్తమై ఉందన్నారు. భారతీయ సంస్కృతిలో మహిళలకు ఉన్న గౌరవస్థానం ప్రపంచానికి ఆదర్శమని తెలిపారు. ఎక్కడ స్త్రీలను గౌరవిస్తారో అక్కడ సుఖశాంతులు, ఐశ్వర్యం వర్ధిల్లుతాయని పేర్కొన్నారు.డిఆర్ డిఓ శాస్త్రవేత్త డా. చంద్రిక కౌశిక్ మాట్లాడుతూ, సమాజంలో సానుకూల మార్పు రావాలంటే మహిళలు ముందుగా తమను తాము ప్రాధాన్యంగా భావించాల్సిన అవసరం ఉందన్నారు. కుటుంబ సభ్యులు బాధ్యతలను పంచుకుంటే మహిళలపై ఒత్తిడి తగ్గుతుందని తెలిపారు. ఇంటి పనులు, పిల్లల సంరక్షణ వంటి బాధ్యతలను కుటుంబ సభ్యులు కలిసి పంచుకోవడం ద్వారా సమతుల్య జీవనం సాధ్యమవుతుందని సూచించారు.పద్మావతి అవార్డులుటీటీడీలోని పలు విభాగాల్లో విశేష సేవలు అందిస్తున్న 32 మంది మహిళా ఉద్యోగులకు ఈ సందర్భంగా పద్మావతి అవార్డులు ప్రదానం చేశారు. వారిని శాలువాతో సత్కరించి, 5 గ్రాముల వెండి డాలర్ మరియు శ్రీ పద్మావతి అమ్మవారి జ్ఞాపిక అందజేశారు.అదేవిధంగా రాబోయే ఏడాది కాలంలో పదవీ విరమణ చేయనున్న 78 మంది మహిళా ఉద్యోగులను కూడా శాలువా, జ్ఞాపికలతో ఘనంగా సన్మానించారు.ఈ కార్యక్రమంలో భాగంగా ఎస్వీ సంగీత కళాశాల అధ్యాపకులు, విద్యార్థుల బృందం ప్రదర్శించిన భరతనాట్యం, వీణా వాద్యకచేరి ప్రేక్షకులను ఆకట్టుకున్నాయి. మహిళా ఉద్యోగుల కోసం నిర్వహించిన వ్యాసరచన, పెయింటింగ్, క్విజ్, గాత్ర సంగీత పోటీలలో విజేతలకు బహుమతులు ప్రదానం చేశారు. టీటీడీ మహిళా ఉద్యోగులు నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలు వేడుకలకు మరింత శోభను చేకూర్చాయి.ఈ కార్యక్రమానికి శ్రీ పద్మావతి డిగ్రీ కళాశాల అధ్యాపకురాలు డా. కృష్ణవేణి, టీటీడీ పీఆర్వో (ఎఫ్ ఏసీ) కుమారి పి. నీలిమ వ్యాఖ్యాతలుగా వ్యవహరించారు.ఈ కార్యక్రమంలో సంక్షేమ విభాగం డిప్యూటీ ఈవో ఆనందరాజు, పలువురు మహిళా డిప్యూటీ ఈఓలు, ఇతర అధికారులు మరియు పెద్ద సంఖ్యలో మహిళా ఉద్యోగులు పాల్గొన్నారు.



## కూటమి నేతల పాపాలపై వెంకన్న స్వామి కన్నెర్ర

తిరుపతి,మార్చి 09, మనం న్యూస్ :టిటిడి కి సంబంధించిన అంశాలపై మాజీ ఛైర్మన్ భూమన కరుణాకర్ రెడ్డి తీవ్ర వ్యాఖ్యలు చేశారు. చరిత్రలో ఎప్పుడూ జరగని సంఘటనగా ఇందాపూర్ డెయిరీ నుంచి టీటీడీకి వస్తున్న నెయ్యి ట్యాంకర్ బోల్తా పడిందని ఆయన పేర్కొన్నారు.ఈ ఘటనపై స్పందిస్తూ, కూటమి ప్రభుత్వం చేస్తున్న పాపాలపై తిరుమల శ్రీవెంకటేశ్వర స్వామి కూడా కన్నెర్ర చేసినట్టుగా అనిపిస్తోందని వ్యాఖ్యానించారు. ఇక గతంలో జరిగిన కొన్ని నిర్ణయాలను కూడా ఆయన ప్రస్తావించారు. 2019 ఎన్నికల ముందు శ్రీనివాస సేతు నిర్మాణం కోసం టీటీడీ బోర్డు అనుమతి లేకుండానే సుమారు రూ.550 కోట్ల నిధులను అప్పటి చంద్రబాబు ప్రభుత్వం దుర్వినియోగం చేసిందని ఆరోపించారు. టీటీడీ నిధులు పూర్తిగా భక్తుల సేవల కోసం వినియోగించాల్సినవని, వాటిని ఇతర అవసరాలకు వినియోగించడం తగదని అన్నారు. అలాగే టీటీడీ చరిత్రలో ఇప్పటివరకు ఎక్కడా ఆలయ నిర్మాణం కోసం భూమిని కొనుగోలు చేయలేదని భూమన కరుణాకర్ రెడ్డి తెలిపారు. సాధారణంగా భక్తులు, దాతలు తమ ప్రాంతాల్లో వెంకటేశ్వర స్వామి ఆలయాల నిర్మాణం కోసం భూములను విరాళంగా అందిస్తారని చెప్పారు. కానీ తొలిసారిగా అమరావతి సమీపంలోని వెంకటాయపాలెం గ్రామంలో నిర్మించనున్న ఆలయం కోసం 25 ఎకరాల భూమిని కొనుగోలు చేయడానికి టీటీడీ రూ.12.5 కోట్లను చెల్లించిందని పేర్కొన్నారు.చంద్రబాబు తన వాణిజ్య ప్రయోజనాల కోసం వెంకటేశ్వర స్వామిని కూడా ఒక పావుగా ఉపయోగించుకుంటున్నారని భూమన కరుణాకర్ రెడ్డి ఆరోపించారు. ఈ అంశాలపై ప్రభుత్వం స్పష్టత ఇవ్వాలని ఆయన డిమాండ్ చేశారు.



## కుటుంబంతో శ్రీనివాసుని దర్శించుకున్న తెలంగాణ రాష్ట్ర ఉపముఖ్యమంత్రి

తిరుమల, మార్చి 09,మనం న్యూస్:తెలంగాణ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క కుటుంబ సభ్యులతో కలిసి కలియుగ ప్రత్యక్ష దైవమైన తిరుమల శ్రీ వెంకటేశ్వర స్వామి వారిని సోమవారం దర్శించుకున్నారు.ఈ సందర్భంగా దర్శనానంతరం మీడియాతో మాట్లాడుతూ వేంకటేశ్వర స్వామి దర్శనం పరమ పవిత్ర అనుభూతిని ఇచ్చిందని ఆయన అన్నారు. నూతన దంపతులైన తన కుమారుడు, కోడలు సూర్య విక్రమాదిత్య- సాక్షిలకు ఆయురారోగ్యాలు కలగాలని, అలాగే తెలుగు రాష్ట్రాల ప్రజలందరూ సుఖసంతోషాలతో ఉండాలని తాను శ్రీ వేంకటేశ్వర స్వామిని ప్రార్థించినట్లు తెలిపారు. త్వరలో అసెంబ్లీలో ప్రవేశపెట్టనున్న బడ్జెట్ ద్వారా తెలంగాణ రాష్ట్రం ఆర్థిక, సామాజిక రంగాల్లో మరింత పురోగతి సాధించి, విజన్-2047లక్ష్యంగా ప్రపంచంతో పోటీపడే స్థాయికి ఎదగాలని కూడా ఏడుకొండలవాడిని కోరుకున్నానన్నారు.

# భారతి తీర్థ మహాస్వామి జయంతోత్సవాలు - విజయ యాత్ర

- మార్చి 11న శృంగేరి శంకర మఠంలో ధూళి పూజ
- సంస్కృత విశ్వవిద్యాలయం ఆచార్యులు కుప్ప విశ్వనాధ శర్మ



తిరుపతి. : శృంగేరి శ్రీ శారదా పీఠాదీశ్వర శంకరాచార్య శ్రీశ్రీ నృసింహ భారతీ తీర్థ మహాస్వామి 168వ జయంతి ఉత్సవాలను శ్రీశ్రీ విదుశేఖర భారతి మహాస్వామి విజయ యాత్రగా ఈనెల 11నుంచి తిరుపతి లో నిర్వహించనున్నారు. ఈ మేరకు పీఠం సభ్యులు, సంస్కృత విశ్వ విద్యాలయం ఆచార్యులు కుప్ప విశ్వనాథ శర్మ, మఠం శాఖాధిపతి జీవిఎల్ మనోహర్ లు సోమవారం విలేకరుల సమావేశంలో తెలిపారు. తిరుపతి లక్ష్మీపురం సర్కిల్ లోని టీటీడీ పద్మావతి కళ్యాణ మండపంలో వివిధ కార్యక్రమాలు జరుగుతాయని తెలిపారు. 11న సాయంత్రం గ మఠంలో ధూళి పూజను నిర్వహిస్తారు. 12వ తేదీన శ్రీ శతకోటి రామశాస్త్రి శాస్త్ర సభ ఉదయం నుంచి జరుగుతాయి. 13వ తేదీన సంస్కృత, తెలుగు పోటీలు విద్యార్థులకు నిర్వహిస్తారు. 14న శ్రీ విద్యారణ్య వేద సభలు, జయంతి సభ – అభినవ శంకర కరుణ విలాస కార్యక్రమాలు జరుగుతాయి. కాగా ప్రతి రోజు రాత్రి 8.30 గంటలకు శారదా చంద్రమౌళీశ్వర పూజలు జరుగుతాయి. 12, 14 తేదీ లలో ఉదయం 11.30 గంటలకు మహాస్వామి దర్శనం, పాదపూజ, సేవ కార్యక్రమాలు జరుగుతాయి. ఈ సమావేశంలో మఠం నిర్వాహకులు కె. కృష్ణమూర్తి, జీ. శ్రీనివాస మూర్తి తదితరులు పాల్గొన్నారు.



## విద్యార్థులకు మెనూ ప్రకారం ఆహారం అందించాలి

- రాష్ట్ర ఫుడ్ కార్పొరేషన్ చైర్మన్ ప్రతాపరెడ్డి

వి.కోట, మార్చి 9 మనం న్యూస్:ప్రభుత్వం నిర్దేశించిన మేరకు సాంఘిక సంక్షేమ వసతి గృహాలతో పాటు మధ్యాహ్న భోజన పథకంలో మెనూ ప్రకారం విద్యార్థులకు ఆహారమందించాలని రాష్ట్ర ఫుడ్ కార్పొరేషన్ చైర్మన్ ప్రతాపరెడ్డి సిబ్బందిని ఆదేశించారు.మండల కేంద్రం లోని బాలుర ఉన్నత పాఠశాల తో పాటు,సాంఘిక సంక్షేమ వసతి గృహాన్ని సోమవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు.ఈ సందర్భంగా విద్యార్థులకు అందిస్తున్న భోజనాలు ఇతర సదుపాయాలు సరిగ్గా ఉన్నాయా అంటూ విద్యార్థులను నేరుగా అడిగి తెలుసుకున్నారు.ముఖ్యంగా సాంఘిక సంక్షేమ వసతి గృహంలో విద్యార్థులకు అందుకున్న వసతులపై ఆరాతీసి వార్డెన్ వ్యక్తిగత పదతులపై ఫిర్యాదులు రావడంతో వారికి సోకాస్ నోటీసులు అందిస్తున్నట్లు తెలిపారు.విద్యారులు తల్లిదండ్రులను మరిపించే విధంగా వసతి గృహాల సిబ్బంది నడుచుకోవాలని ఆదేశించారు. అంగన్వాడీలకు వచ్చే చిన్నపిల్లలు, పరిధిలోని గర్భవతులు,బిడ్డ తల్లులకు ప్రభుత్వం అందించే పౌష్టికాహారం సక్రమంగా అదేవిధంగా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు.



## పాణ్యం శ్రీనివాసశర్మ రచించిన పంచాంగాన్ని మంత్రి రామ్ ప్రసాద్ రెడ్డి, కలెక్టర్, ఎమ్మెల్యే ఆవిష్కరణ

బంగారుపాలెం మార్చ్ 9. మనం న్యూస్ :చిత్తూరు జిల్లా, పూతలపట్టు నియోజకవర్గం బంగారుపాలెం మండలం మొగిలి గ్రామంలో ఉన్న పురోహితులు పంచాంగ కర్త డాక్టర్ పాణ్యం శ్రీనివాస్ శర్మ రచించిన 2026-27 వ నూతన పరాభవ నామ సంవత్సర నూతన పంచాంగమును సోమవారం చిత్తూరు జిల్లా కలెక్టర్ కార్యాలయంలో ఆంధ్రప్రదేశ్ రవాణా శాఖ మంత్రి రాంప్రసాద్ రెడ్డి, కలెక్టర్ సుమిత్ కుమార్, చిత్తూరు ఎమ్మెల్యే గురజాల జగన్మోహన్ వారి చేతుల మీదుగా పంచాంగం ఆవిష్కరణ జరిగింది. అఖిలభారత పురోహితులు సంఘ అధ్యక్షులు పాణ్యం శ్రీనివాస శర్మ, ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర రవాణా శాఖ మంత్రి రాంప్రసాద్ రెడ్డిని జిల్లా కలెక్టర్ సమిత్ కుమార్ ను గురజాల జగన్మోహన్ ను దుస్సాలవాలతో సత్కరించిన అనంతరం ఆశీర్వచనాలు, తీర్థప్రసాదాలను అందించి ఆయురారోగ్యాలతో అష్టైశ్వర్యాలతో ఉండాలని దీవించారు.ఈ కార్యక్రమం జిల్లా కలెక్టర్ కార్యాలయంలో జరగడం సంతోషంగా ఉందని పాణ్యం శ్రీనివాస్ శర్మ తెలిపారు. కార్యక్రమంలో మొగిలి శ్రీనివాస శర్మతో పాటు పలువురు పాల్గొన్నారు

# అపోలో సహకారంతో పేదలకు ఉచిత కార్పొరేట్ వైద్యం

- జిల్లా ప్రధాన ఆసుపత్రిలో ఆధునిక ట్రామా కేర్, ఎమర్జెన్సీ విభాగాల ప్రారంభం




చిత్తూరు, మార్చి 9:చిత్తూరులోని జిల్లా ప్రధాన ఆసుపత్రిలో అత్యాధునిక సదుపాయాలతో ఏర్పాటు చేసిన ట్రామా కేర్ సెంటర్ మరియు ఆధునికీకరించిన ఎమర్జెన్సీ విభాగాన్ని సోమవారం రవాణా శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్రెడ్డి ప్రారంభించారు. రాయలసీమ ప్రాంత ప్రజలకు తక్షణ అత్యవసర వైద్య సేవలు అందించాలనే లక్ష్యంతో ఈ సదుపాయాలను ఏర్పాటు చేశారు.ఈ కార్యక్రమానికి, చిత్తూరు ఎమ్మెల్యే గురజాల జగన్మోహన్, పుత్తలపట్టు ఎమ్మెల్యే డాక్టర్ కాలికిరి మురళీమోహన్, జిల్లా కలెక్టర్ సుమిత్కుమార్, ది అపోలో యూనివర్సిటీ వైస్ ఛాన్సలర్ డాక్టర్ హెచ్. వినోద్ భట్ తదితరులు హాజరయ్యారు.ఈ సందర్భంగా మంత్రి మండిపల్లి రాంప్రసాద్రెడ్డి మాట్లాడుతూ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ముందుచూపుతో రాష్ట్రంలో పేదలకు కార్పొరేట్ స్థాయి వైద్య సేవలను అందుబాటులోకి తీసుకువస్తున్నట్లు తెలిపారు. అందులో భాగంగా చిత్తూరు జిల్లా ప్రధాన ఆసుపత్రిని అపోలో సంస్థ సహకారంతో అభివృద్ధి చేస్తున్నామని చెప్పారు. సుమారు రూ.2.50 కోట్ల వ్యయంతో అత్యాధునిక సదుపాయాలను ఏర్పాటు చేసి ప్రభుత్వ ఆసుపత్రిలోనే కార్పొరేట్, సూపర్ స్పెషాలిటీ స్థాయి వైద్య సేవలను అందిస్తున్నామని పేర్కొన్నారు.రోగి ఆసుపత్రిలో చేరిన నాటి నుంచి డిశ్చార్జ్ అయ్యే వరకు అన్ని వైద్య సేవలను మెరుగుపరిచే చర్యలు తీసుకున్నామని మంత్రి తెలిపారు. పేదలకు ఎటువంటి ఖర్చు లేకుండా కార్పొరేట్ స్థాయి వైద్య సేవలను అందించడం ఈ కార్యక్రమం ప్రధాన లక్ష్యమని చెప్పారు. అవసరమైన సందర్భాల్లో చెన్నై, బెంగళూరు నగరాల్లోని కార్పొరేట్ ఆసుపత్రుల్లో కూడా చికిత్సలు అందించే విధంగా చర్యలు తీసుకుంటున్నామని వివరించారు.జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్.మిశ్రా మాట్లాడుతూ ప్రమాదాలు మరియు అత్యవసర పరిస్థితుల్లో గాయపడిన బాధితులకు తక్షణమే నాణ్యమైన వైద్య సేవలు అందించేందుకు ఈ ట్రామా కేర్ సెంటర్ ఎంతో ఉపయోగపడుతుందని తెలిపారు. జిల్లా స్థాయిలోనే ఆధునిక సదుపాయాలతో అత్యవసర వైద్య సేవలు అందుబాటులోకి రావడం ప్రజలకు ఎంతో మేలు చేస్తుందని పేర్కొన్నారు. ఈ విభాగంలో 60 పడకలను అత్యవసర వైద్య సేవల కోసం సిద్ధం చేసినట్లు వెల్లడించారు.ఆసుపత్రిలో ఏర్పాటు చేసిన ట్రామా కేర్ సెంటర్లో అత్యాధునిక వెంటిలేటర్లు, హీమోడైనమిక్ మానిటరింగ్ సిస్టమ్స్, డిజిటల్ ఎక్స్రే, పాయింట్ ఆఫ్ కేర్ టెస్టింగ్ (POCT) వంటి సదుపాయాలు ఏర్పాటు చేశారు. అత్యవసర పరిస్థితుల్లో వెంటనే శస్త్రచికిత్సలు నిర్వహించేందుకు ఎమర్జెన్సీ విభాగంలోనే ప్రత్యేక ఆపరేషన్ థియేటర్లు ఏర్పాటు చేశారు. రోగుల పరిస్థితిని బట్టి రెడ్, యెల్లో, గ్రీన్ జోన్లుగా విభజించి తక్షణ చికిత్స అందించే విధంగా ఎమర్జెన్సీ విభాగాన్ని రూపకల్పన చేశారు.ఈ కార్యక్రమంలో అపోలో యూనివర్సిటీ వైస్ ఛాన్సలర్ డాక్టర్ హెచ్. వినోద్ భట్, రిజిస్ట్రార్ ప్రొఫెసర్ ఎం. పోతరాజు, ఎఐఎంఎస్ఆర్ డీన్ డాక్టర్ అల్ఫ్రెడ్ జె అగస్టీన్, యూనిట్ హెడ్ ఎస్. బాలరాజ్, మెడికల్ సూపరింటెండెంట్ డాక్టర్ రంగనాథ్ బి.జి., ఎఐఎంఎస్ఆర్ అసోసియేట్ డీన్స్ డాక్టర్ రమ్యా రామకృష్ణన్ తదితరులు పాల్గొన్నారు. పెద్ద సంఖ్యలో వైద్యులు, అధికారులు, సిబ్బంది హాజరయ్యారు.

## శ్రీసిటీలో ఘనంగా అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలు

2 లో



### దేశ ఆర్థికాభివృద్ధిలో కీలక భూమిక పోషిస్తున్న

# కేంద్ర నైపుణ్యాభివృద్ధి, వ్యవస్థాపకత్వ శాఖ

- ఏపిలో కొత్త NSTI ఏర్పాటుకు అంగీకారం తెలిపిన భారత ప్రభుత్వం
- యువతకు ఉద్యోగ, ఉపాధి అవకాశాల కల్పనే కూటమి ప్రభుత్వ లక్ష్యం
- చిత్తూరు ఎంపీ దగ్గుమళ్ళ ప్రసాదరావు వెల్లడి
- లోక్ సభలో నేషనల్ స్కిల్ ట్రైనింగ్ ఇన్ స్టిట్యూట్కు సంబంధించిన వివరాలను కోరిన చిత్తూరు పార్లమెంటు సభ్యులు
- తక్షణం స్పందించిన కేంద్ర మంత్రిత్వ శాఖ,.....లిఖిత పూర్వ సమాధానమిచ్చిన నైపుణ్య శాఖ మంత్రి జయంత్ చౌదరి



చిత్తూరు ( ఢిల్లీ): భారత ప్రభుత్వ నైపుణ్యాభివృద్ధి, వ్యవస్థాపకత్వ శాఖ యువతకు నైపుణ్య శిక్షణ ఇప్పించి, ఉపాధి అవకాశాలు కల్పించడంతో పాటు, యువతీ, యువకుల్లో వ్యవస్థాపకత్వాన్ని పెంపొందించడం ద్వారా దేశ ఆర్థికాభివృద్ధిలో కీలక భూమిక పోషిస్తుందని చిత్తూరు పార్లమెంటు సభ్యులు దగ్గుమళ్ళ ప్రసాదరావు తెలియజేశారు.పార్లమెంటు సమావేశాలకు హాజరైన చిత్తూరు ఎంపీ దగ్గుమళ్ళ...,తన నియోజకవర్గం అభివృద్ధితో పాటు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర హక్కులు, ప్రయోజనాల సాధన కోసం చిత్తశుద్ధితో కృషి చేస్తున్నారు. ఇందులో భాగంగా సోమవారం ఢిల్లీ లోక్ సభలో "నేషనల్ స్కిల్ ట్రైనింగ్ ఇన్ స్టిట్యూట్క్" సంబంధించిన వివరాలను తెలియజేయాలని భారత ప్రభుత్వ నైపుణ్యాభివృద్ధి, వ్యవస్థాపకత్వ శాఖను కోరారు. ఇందుకు తక్షణం స్పందించిన కేంద్ర నైపుణ్య శాఖ మంత్రి శాఖ మంత్రి జయంత్ చౌదరి.., లిఖిత పూర్వకంగా తనకు సమాధానమిచ్చినట్లు చిత్తూరు ఎంపీ దగ్గుమళ్ళ ప్రసాదరావు తెలిపారు. రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు మార్గదర్శకత్వంలో .., ఆయన ఆశయాలకు అనుగుణంగా తాను పనిచేస్తున్నానని చెప్పిన చిత్తూరు ఎంపీ దగ్గుమళ్ళ..,ఏపీలో NSTI ని ఏర్పాటు చేయడం ద్వారా యువతకు ఆధునిక నైపుణ్యాల శిక్షణ, ఉపాధి, ఉద్యోగావకాశాలు కల్పనవ్యవస్థాపకత్వాన్ని పెంపొందించడం వీలవుతుందని భావించి.., తాను నేషనల్ స్కిల్ ట్రైనింగ్ ఇన్ స్టిట్యూట్క్" సంబంధించిన వివరాలను కోరినట్లు చెప్పారు. ఇందులో ముఖ్యంగా నైపుణ్య శిక్షణా సంస్థలు (NSTIs) దేశంలో ఎన్ని ఉన్నాయి..? వాటి సంఖ్య ఎంత? ఏ రాష్ట్రాల్లో, ఏ కేంద్రపాలిత ప్రాంతాల్లో ఉన్నాయి..? కేంద్ర ప్రభుత్వం ఆంధ్రప్రదేశ్ లో ఏదైనా NSTI ఏర్పాటు చేయాలని ప్రతిపాదించిందా..? ముఖ్యంగా AI వంటి కోర్సులు ఇవ్వడానికి/, ప్రతిపాదనలో స్థలం, సామర్థ్యం, ఖర్చు, సమయం ఏమిటి?..కొత్త NSTIsలో, ఉన్న వాటిలో ఏ కొత్త కోర్సులు ఇవ్వబోతున్నారు..? పరిశ్రమల అవసరాలకు అనుగుణంగా ఎలా నిర్ణయిస్తారు..? ఆంధ్రప్రదేశ్ లో NSTI ఏర్పాటుకు ప్రభుత్వం నిధులు కేటాయించిందా..? పరిశ్రమల భాగస్వామ్యం కోరారా?..,జాతీయ ప్రమాణాలకు అనుగుణంగా NSTIsలో మళ్ళీ శిక్షణా మౌలిక సదుపాయాలు, బోధకుల సామర్థ్యాన్ని బలోపేతం చేయడానికి ప్రభుత్వం ఏమి చేస్తోంది? అన్న అంశాలను సభ ముందుంచినట్లు చిత్తూరు ఎంపీ వివరించారు. తాను లేవనెత్తిన ప్రశ్నలకు కేంద్ర నైపుణ్య శాఖ మంత్రి జయంత్ చౌదరి.. తక్షణం స్పందించి లిఖితపూర్వకంగా సమాధానం ఇచ్చినట్లు పేర్కొన్నారు. నైపుణ్య శిక్షణా సంస్థలు (NSTIs) దేశవ్యాప్తంగా 33 ఉన్నాయనీ.., ఆంధ్రప్రదేశ్ లో కొత్త NSTI ఏర్పాటుకు కేంద్రం అంగీకరించి, 2025 అక్టోబర్ 28 ఆమోదముద్ర వేసినట్లు కూడా తెలియజేశారు. మూడేళ్ల కాల పరిమితి , ₹100 కోట్ల వ్యయంతో ,షనల్ స్కిల్ ట్రైనింగ్ ఇన్ స్టిట్యూట్" ఏర్పాటు చేసేందుకు సన్నద్ధమైనట్లు కేంద్ర నైపుణ్య శాఖ మంత్రి శాఖ మంత్రి జయంత్ చౌదరి.., లిఖిత పూర్వక సమాధానంలో వివరించినట్లు చెప్పారు.విశాఖపట్నంలో ఉన్న NSTI ఎక్స్ టెన్షన్ సెంటర్ లో 50 మంది శిక్షణ పొందుతున్నారనీ,. కొత్త NSTIలో AIతో సహా కొత్త కోర్సులు ప్రారంభం అవుతాయన్నారు. పరిశ్రమల అవసరాలకు అనుగుణంగా కోర్సులు రూపొందిస్తారనీ తెలియజేసిన చిత్తూరు ఎంపీ దగ్గుమళ్ళ ప్రసాదరావు.., నైపుణ్య శిక్షణా సంస్థల (NSTIs) మౌలిక సదుపాయాలు, బోధకుల సామర్థ్యం పెంచడానికి ప్రభుత్వం ప్రధానమంత్రి స్కిల్లింగ్ అండ్ ఎంప్లాయబిలిటీ ట్రాన్స్ ఫర్మేషన్ త్రూ అప్ గ్రేడెడ్ ITIs (PM-SETU) పథకం ప్రవేశపెట్టిందనీ వెల్లడించారు. ₹60,000 కోట్లతో ఈ పథకం అమలవుతోందనీ.., ఇందులో భాగంగా 5 NSTIsలో నేషనల్ సెంటర్స్ ఆఫ్ ఎక్సలెన్స్ సంస్థలను ఏర్పాటు చేసేందుకు భారత ప్రభుత్వం రంగం సిద్ధం చేసిందని, పరిశ్రమల భాగస్వామ్యంతో దీనికి₹1,500 కోట్లు కేటాయించిందని చిత్తూరు ఎంపీ దగ్గుమళ్ళ ప్రసాదరావు NSTI ముఖ్య ఉద్దేశాన్ని వివరించారు.

## అపోలో నాలెడ్జ్ సిటీలో ఘనంగా అంతర్జాతీయ మహిళా దినోత్సవం

(చిత్తూరు, మార్చి 9,,మనం న్యూస్):అపోలో నాలెడ్జ్ సిటీలో అంతర్జాతీయ మహిళా దినోత్సవం వేడుకలు సోమవారం ఘనంగా నిర్వహించారు. మహిళల శక్తి, ధైర్యం, సమాజ అభివృద్ధిలో వారి పాత్రను గుర్తు చేసుకుంటూ ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు. విద్యార్థులు, అధ్యాపకులు, సిబ్బంది ఉత్సాహంగా పాల్గొన్నారు.కార్యక్రమానికి ముఖ్య అతిథిగా చిత్తూరు అర్బన్ డెవలప్ మెంట్ అథారిటీ (చూడా) చైర్ పర్సన్ కటారి హేమలత, అపోలో యూనివర్సిటీ వైస్ చాన్సలర్ సతీమణి, మాజీ ఓబీజీ ప్రొఫెసర్ డాక్టర్ పార్వతి భట్ హాజరయ్యారు. వారు దీప ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా చూడా చైర్ పర్సన్ కటారి హేమలత మాట్లాడుతూ మహిళలు ఎదురయ్యే సవాళ్లను అవకాశాలుగా మార్చుకుని ముందుకు సాగాలని అన్నారు. నర్సులు సమాజానికి విశేష సేవలు అందిస్తున్నారని పేర్కొన్నారు. తల్లి విద్యావంతురాలైతే కుటుంబం, సమాజం అభివృద్ధి చెందుతుందని చెప్పారు. మహిళా విద్య కోసం కృషి చేసిన సావిత్రిబాయి పూలే, అంతరిక్షంలో అడుగుపెట్టిన కల్పనా చావ్లా, స్వాతంత్ర్య సమరయోధురాలు దుర్గాబాయి దేశ్ ముఖ్, క్రీడాకారిణి



పి.వి.సింధు వంటి మహిళల విజయాలను ఉదాహరణగా వివరించారు. డాక్టర్ ప్రతాప్ సి రెడ్డి స్ఫూర్తితో వారి కుమార్తెలు ఆయన ఆశయాలను ముందుకు తీసుకెవెళ్తున్నారని కొనియాడారు. మాజీ ఓబీజీ ప్రొఫెసర్ డాక్టర్ పార్వతి భట్ మాట్లాడుతూ తాను గత 40 సంవత్సరాలుగా మహిళా దినోత్సవ వేడుకల్లో పాల్గొంటున్నానని, ఈ కాలంలో మహిళల పరిస్థితుల్లో వచ్చిన మార్పును సమీక్షించాల్సిన అవసరం ఉందన్నారు. మహిళా సాధికారత కొంతమందికే పరిమితం కాకుండా ప్రతి మహిళకు చేరాలని చెప్పారు. కుటుంబం నుంచే మహిళా సాధికారత ప్రారంభమవాలని పేర్కొన్నారు. ఇంటి పనులు మహిళలకే పరిమితం అన్న భావజాలం మారాలని, పురుషులు కూడా సమానంగా బాధ్యతలు పంచుకోవాలని సూచించారు.ఈ కార్యక్రమంలో ది అపోలో యూనివర్సిటీ రిజిస్ట్రార్ ప్రొఫెసర్ ఎం. పోతరాజు, ఏఐఎంఎస్ ఆర్ డీన్ డాక్టర్ ఆల్ఫ్రెడ్ జె. అగస్టిన్, అసోసియేట్ డీన్ డాక్టర్ రమ్య రామకృష్ణన్, నర్సింగ్ ప్రిన్సిపాల్ డాక్టర్ టి. జయంతి, ఎడబ్ల్యూఈసి కన్వీనర్ డాక్టర్ ఎస్. హసీనా, కో-కన్వీనర్ డాక్టర్ శాని ఎస్.ఎస్., ఐసీసీ చైర్ పర్సన్ డాక్టర్ జి.బి. హిమబిందు, ఏఐఎంఎస్ ఆర్ స్టూడెంట్స్ అఫైర్స్ డిప్యూటీ డైరెక్టర్ డాక్టర్ శ్రావణ దీప్తి, ఎన్ ఎస్ ఎస్ ప్రోగ్రామ్ ఆఫీసర్ ఏ. గాయత్రి పాల్గొన్నారు.ఈ సందర్భంగా క్యాంపస్ లో మహిళల గౌరవాన్ని పెంపొందించేందుకు డిగ్నిటీ ఛాంపియన్స్, క్యాంపస్ అంబాసిడర్లను ప్రకటించారు. విద్యార్థులు నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలు, మ్యూజిక్ బ్యాండ్ ప్రదర్శనలు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి.

# బాల కార్మికుల నివారణకు చర్యలు ఏంటి

- లోక్ సభలో ఎంపీ గురుమూర్తి

తిరుపతి మార్చ్ 9 మనం న్యూస్ : దేశంలో బాల కార్మికుల నివారణ, అసంఘటిత రంగం, కుటుంబ ఆధారిత చిన్నతరహా పరిశ్రమల్లో పిల్లలను ఉపయోగిస్తున్న అంశాలపై తిరుపతి పార్లమెంట్ సభ్యులు మద్దిల గురుమూర్తి లోక్ సభలో ప్రశ్నించారు. ఈ ప్రశ్నకు కేంద్ర కార్మిక, ఉపాధి శాఖ సహాయ మంత్రి శోభా కర్లందాజే సమాధానం ఇచ్చారు. బాల కార్మికుల వినియోగాన్ని పూర్తిగా అరికట్టేందుకు కేంద్ర ప్రభుత్వం బాల కార్మికుల నిషేధం, నియంత్రణ చట్టం 1986 ను అమలు చేస్తున్నట్లు ఆమె తెలిపారు. ఈ చట్టం ప్రకారం 14 సంవత్సరాల లోపు పిల్లలను ఏ విధమైన పనుల్లోనూ నియమించడం పూర్తిగా నిషేధించబడిందని పేర్కొన్నారు. అలాగే 14 నుంచి 18 సంవత్సరాల మధ్య వయస్సు ఉన్న బాల, బాలికలను ప్రమాదకరమైన పనుల్లో పనిచేయించడం కూడా చట్టం నిషేధించిందని వివరించారు.అయితే పిల్లలు పాఠశాల సమయం తరువాత లేదా సెలవుల సమయంలో మాత్రమే ప్రమాదకరం కాని కుటుంబ ఆధారిత పనుల్లో సహాయం చేయడానికి అనుమతి ఉందని మంత్రి పేర్కొన్నారు. 2016లో ఈ చట్టంలో మార్పులు చేసి "పిల్లలు" అనే పదానికి నిర్వచనాన్ని ఉచిత మరియు నిర్బంధ విద్యా హక్కు చట్టం 2009లో పేర్కొన్న విధంగా తప్పనిసరి విద్యా వయస్సుకు అనుగుణంగా మార్చినట్లు తెలిపారు. చట్టం అమలును మరింత బలోపేతం చేయడానికి జిల్లా స్థాయిలో జిల్లా సమన్వయ అధికారి, ప్రత్యేక కార్యాచరణ బృందాలను ఏర్పాటు చేసినట్లు మంత్రి



తెలిపారు. బాల కార్మికుల వినియోగాన్ని అరికట్టేందుకు ప్రజల నుంచి వచ్చే ఫిర్యాదులను స్వీకరించి వాటిపై చర్యలు తీసుకునే విధంగా కేంద్ర ప్రభుత్వం ప్రత్యేకంగా ఒక ఆన్ లైన్ వేదికను కూడా ఏర్పాటు చేసినట్లు వెల్లడించారు. ఈ వేదిక ద్వారా బాల కార్మికులకు సంబంధించిన ఫిర్యాదులను నమోదు చేసి, వాటి పరిష్కారాన్ని పర్యవేక్షించే చర్యలు కొనసాగుతున్నాయని తెలిపారు.ఈ సందర్భంగా తిరుపతి పార్లమెంట్ సభ్యులు మద్దిల గురుమూర్తి మాట్లాడుతూ, నేటి బాలలే రేపటి పౌరులు, భవిష్యత్ భారత నవనిర్మాణ సారదులు విద్యాభ్యాసం చేయాల్సిన వయసులో వారి ఆశలను, హక్కులను చిదిమేయడం నేరమని అన్నారు. ప్రతి పిల్లవాడికి విద్య పొందే హక్కు ఉందని, చిన్న వయస్సులోనే పనుల్లోకి వెళ్లే పరిస్థితులు రాకుండా ప్రభుత్వం, సమాజం కలిసి పనిచేయాల్సిన అవసరం ఉందని తెలిపారు. బాల కార్మికుల వినియోగాన్ని నివారించడానికి కఠినమైన చట్టాలను అమలు చేయాలనని ఆయన కోరారు.

## శ్రీసిటీలో ఘనంగా అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలు




శ్రీసిటీ, మార్చి 09, మనం న్యూస్ : వివిధ రంగాల్లో మహిళల ప్రాధాన్యతను గుర్తిస్తూ శ్రీసిటీ మరియు స్థానిక పరిశ్రమలు అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని ఘనంగా జరుపుకున్నాయి. ఈ సంవత్సరం అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని "మహిళా హక్కులు, న్యాయం, అమలు" అనే థీమ్ తో జరుపుకుంటున్నారు. మహిళలు మరియు బాలికలు సమాజంలో సమాన హక్కులతో, గౌరవంతో జీవించేందుకు అవసరమైన మార్పులు వెంటనే తీసుకురావాలని ప్రపంచానికి సందేశం ఇవ్వడం ఈ థీమ్ యొక్క ముఖ్య ఉద్దేశ్యం. "స్త్రీ సిటీ"గా పేరొందిన శ్రీసిటీ, సమాన అవకాశాలతో వేలాది మహిళలకు ఉపాధి అందిస్తూ మహిళా సాధికారతకు తోడ్పడుతోంది.శ్రీసిటీ మేనేజింగ్ డైరెక్టర్ డాక్టర్ రవీంద్ర సన్నారెడ్డి మహిళా ఉద్యోగులకు శుభాకాంక్షలు తెలిపారు. మహిళలు సంప్రదాయ పరిమితులను దాటి ఆర్థిక స్వావలంబన వైపు అడుగులు వేస్తుండటం భారత సమాజంలో జరుగుతున్న సానుకూల మార్పుకు నిదర్శనమని ఆయన పేర్కొన్నారు.వివిధ పరిశ్రమలలో వేడుకలుశ్రీసిటీలోని రాక్వర్త్, బ్రేక్స్ ఇండియా, హావెల్స్, ఎన్ కేస్ ప్యాకేజింగ్, పానాసోనిక్, శ్రీసిటీ సెక్యూరిటీ విభాగం ఇతర పలు సంస్థల్లో సోమవారం మహిళా దినోత్సవ ఉత్సాహభరితంగా వేడుకగా నిర్వహించారు.హావెల్స్ లో నిర్వహించిన కార్యక్రమంలో శ్రీసిటీ డైరెక్టర్ (సి ఎస్ ఆర్) నిరీషా సన్నారెడ్డి, పోలీస్ సబ్ ఇన్ స్పెక్టర్ ప్రియాంక ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. క్రమశిక్షణ, నైపుణ్యంతో పనిచేసిన మహిళా ఉద్యోగులకు "నారీ శక్తి అవార్డులు" అందజేశారు.శ్రీసిటీ బిజినెస్ సెంటర్ లో నిర్వహించిన కార్యక్రమంలో న్యాయవాది శ్రీమతి అధిలక్ష్మి లోగమూర్తి శ్రీసిటీ మహిళా భద్రతా సిబ్బందిని ఉద్దేశించి మాట్లాడుతూ ఆత్మగౌరవం పెంపొందించుకోవాలని, స్వావలంబనతో ముందుకు సాగాలని సూచించారు.మహిళా వ్యాపారవేత్తలకు ఆర్థిక సహకారంఅమరావతిలో ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆధ్వర్యంలో జరిగిన మహిళా దినోత్సవ వేడుకల్లో శ్రీసిటీకి చెందిన ఎన్ కేస్ ప్యాకేజింగ్ వ్యవస్థాపకురాలు శ్రీమతి శిల్పా లింగారెడ్డి మహిళా వ్యాపారవేత్తలకు మరింత ఆర్థిక సహకారం అందించాలని కోరారు. దీనిపై స్పందించిన ముఖ్యమంత్రి, ఎంఎస్ఎంఈ, డ్వాక్రా, మెప్మా, వెలుగు పథకాలను బ్యాంకింగ్ సేవలతో అనుసంధానించడం ద్వారా తగు భాగస్వామ్యం అందించనున్నట్లు ప్రకటించారు.

మహిళా దినోత్సవ చర్చల్లో ప్రభుత్వం, బ్యాంకుల సాయంతో సూళూరుపేటలో చపాతి తయారీ దుకాణం నడుపుతూ, శ్రీసిటీ హోటళ్లు, క్యాటరింగ్ సంస్థలకు చపాతీలు సరఫరా ద్వారా నెలకు 2 లక్షల రూపాయల ఆదాయం ఆర్జిస్తున్న సూళూరుపేటకు చెందిన నీలకుర్తి మీనా విజయ గాథ స్ఫూర్తిదాయకంగా నిలిచింది.




## మహిళా దినోత్సవం సందర్భంగా.2 నెలల ఉచిత కుట్టు శిక్షణ

మదనపల్లె, మార్చి 09,మనం న్యూస్: మహిళా దినోత్సవం సందర్భంగా... 2 నెలల ఉచిత కుట్టు శిక్షణ ప్రారంభం.., శ్రీ అనంత చారిటబుల్ ట్రస్ట్ వారి ఆర్థిక సహకారంతో మదనపల్లె బికే పల్లి లోని ధాత్రి కార్యాలయం నందు ఇవాళ 30 మంది మహిళలకు ఉచిత కుట్టు శిక్షను ప్రారంభించడం జరిగింది దీనికి సహకరిస్తున్న శ్రీ అనంత చారిటబుల్ ట్రస్ట్ వ్యవస్థాపకులు కాకర్ల సురేష్ గారికి ప్రత్యేక కృతజ్ఞతలు మహిళలందరూ తెలియజేశారు...., టైలరింగ్ 20 సంవత్సరాల అనుభవం కలిగిన మహిళా నిష్ణాతులచే ప్రత్యేక బోధన ఉంటుందని ధాత్రీ ఫౌండేషన్ వ్యవస్థాపకురాలు Dr. స్వాతి చక్రపాణి తెలియజేశారు, ఈ కార్యక్రమంలో 30 మంది టైలరింగ్ నేర్చుకోబోవు మహిళలు, ట్రైనర్ అఖిల, అసిస్టెంట్ ట్రైనర్ వినీత, అనంత చారిటబుల్ ట్రస్ట్ వాలంటీర్ పద్మ, ప్రసన్న తదితరులు పాల్గొన్నారు...

## కేంద్ర ప్రభుత్వం నిర్వహించిన ఎన్.ఎం.ఎం.ఎస్ పరీక్షలో అత్యుత్తమ ప్రతిభ

- కె.రామాపురం విద్యార్థిని అలేఖ్య జిల్లాలో రెండవ అత్యధిక మార్కులు



రాయచోటి మనం న్యూస్ మార్చి 09: న్నమయ్య జిల్లా రాయచోటి మండలం కె.రామాపురం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు చెందిన విద్యార్థిని డి. అలేఖ్య కేంద్ర ప్రభుత్వం నిర్వహించిన ఎన్ .ఎం .ఎం .ఎస్ (NMMS – National Means-cum-Merit Scholarship) పరీక్షలో అత్యుత్తమ ప్రతిభ కనబరిచి జిల్లాలో రెండవ అత్యధిక మార్కులు సాధించింది. ఈ పరీక్షలో జిల్లా స్థాయిలో గరిష్ట మార్కులు 97 కాగా, విద్యార్థిని డి. అలేఖ్య 95 మార్కులు సాధించి అన్నమయ్య జిల్లాలో రెండవ స్థానాన్ని పొందింది. ఈ విజయంతో పాఠశాలకు, గ్రామానికి మంచి పేరు తెచ్చిపెట్టింది.ఈ సందర్భంగా అన్నమయ్య జిల్లా విద్యాశాఖాధికారి డాక్టర్ సుబ్రమణ్యం విద్యార్థిని డి. అలేఖ్యను అభినందిస్తూ ఆమె ప్రతిభను ప్రశంసించారు. గ్రామీణ ప్రాంతంలోని ప్రభుత్వ పాఠశాల విద్యార్థులు కూడా కృషి మరియు పట్టుదలతో చదివితే ఉన్నత ఫలితాలు సాధించగలరని ఆయన పేర్కొన్నారు. భవిష్యత్తులో కూడా ఇదే విధంగా కష్టపడి చదివి మరిన్ని విజయాలు సాధించాలని విద్యార్థినిని ప్రోత్సాహించారు. కేంద్ర ప్రభుత్వం నిర్వహించే ఈ ఎన్ .ఎం .ఎం .ఎ్ స పథకం కింద అర్హత సాధించిన విద్యార్థులకు ప్రతీ సంవత్సరం రూ.12,000/- నగదు ప్రోత్సాహకం అందజేయబడుతుంది. ఈ పథకం ద్వారా విద్యార్థిని డి. అలేఖ్యకు నాలుగు సంవత్సరాల పాటు మొత్తం రూ.48,000/- ఆర్థిక సహాయం లభించనుంది. ఈ ఆర్థిక సహాయం విద్యార్థుల ఉన్నత విద్యాభ్యాసాన్ని కొనసాగించడానికి ఎంతో ఉపయోగపడుతుంది. ఈ విజయానికి పాఠశాల ప్రధానోపాధ్యాయులు కె. నాగముని రెడ్డి సైన్స్ ఉపాధ్యాయులు బి. ప్రకాశ్ రెడ్డి అలాగే పీడీ లక్ష్మీనారాయణ విద్యార్థినిని ప్రత్యేకంగా అభినందించారు. ఉపాధ్యాయుల మార్గదర్శకత్వం, తల్లిదండ్రుల సహకారం మరియు విద్యార్థినిచే చూపిన కృషి వల్ల ఈ గొప్ప ఫలితం సాధ్యమైందని వారు తెలిపారు.కె.రామాపురం గ్రామ ప్రజలు, తల్లిదండ్రులు మరియు పాఠశాల సిబ్బంది విద్యార్థిని డి. అలేఖ్యకు అభినందనలు తెలియజేస్తూ, భవిష్యత్తులో కూడా మరిన్ని విజయాలు సాధించాలని ఆకాంక్షించారు. ఈ విజయం ఇతర విద్యార్థులకు కూడా ప్రేరణగా నిలుస్తుందని పాఠశాల ఉపాధ్యాయులు పేర్కొన్నారు.

## కైలాసం ధామం పనులను పరిశీలించిన...!

- ఎమ్మెల్యే పులివర్తి నాని .



చంద్రగిరి, మార్చి 9 మనం న్యూస్ : చంద్రగిరిలో ప్రతిష్టాత్మకంగా నిర్మిస్తున్న కైలాసదామంలో శివుడు విగ్రహం, పరిపాలభవనం పనులను స్థానిక శాసనసభ్యులు పులివర్తి నాని సోమవారం పరిశీలించారు. ఈ క్రమంలో అభివృద్ధి పనులను 4 నెలలలో పూర్తి చేయాలని కమిటీ సభ్యులకు, కాంట్రాక్టర్ కు ఆదేశించారు.కైలాస ధామంకు విరాళం ప్రకటించిన దాతలు.చంద్రగిరి మండలం పిచ్చినాయుడు పల్లి గ్రామానికి చెందిన సూరినేని సుబ్రహ్మణ్యం నాయుడు కుమారులు సూరినేని సురేష్,సూరినేని రమేష్ కైలాస ధామం అభివృద్ధికి 1,27,400 రూపాయలు, అగ్రహారం పంచాయతీ చెందిన టిడిపి నాయకుడు జగన్మోహన్ నాయుడు 3 లక్షల రూపాయలు విరాళం ప్రకటించారు. విరాళం ప్రకటించిన దాతలకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపి, వారిని అభినందించారు.ఈ కార్యక్రమంలో కైలాస దామం కమిటీ సభ్యులు,కూటమి ప్రభుత్వం నాయకులు కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

## గ్రేడ్ సంస్థ స్కూల్ ప్రిన్సిపాల్ వెంకటసుబ్బయ్య అంతరాతీయ మహిళా దినోత్సవం

బంగారుపాళ్యం మార్చి 9 మనం న్యూస్:పూతలపట్టు నియోజకవర్గం బంగారుపాళ్యం టౌన్ లోని ప్రభుత్వ ట్రైబల్ రెసిడెంటెల్ స్కూల్ నందు బంగారుపాళ్యం లోని గ్రేడ్స్ స్వచ్ఛంద సేవ సంస్థ అధ్యక్షులు డాక్టర్. S శేషాద్రి సోమవారం ఆధ్వర్యంలో రెసిడెంటిల్ స్కూల్ ప్రిన్సిపాల్ వెంకటసుబ్బయ్య గారి సహకారంతో అంతర్జాతీయ మహిళా దినోచ్చవం జరుపుకోవడం జరిగింది. ఈ కార్యక్రంలో డాక్టర్ శేషాద్రి గారు మాట్లాడుతూ మహిళలు అన్ని రంగాలలో ముందు వుండాలని, మహిళలకు మహిళ దినోచ్చవ శుభాకాంక్షలు తెలియ చేస్తు ఉపాధ్యాయునిలను, వంట చేయు మహిళలను దుస్సా లువా తో సన్మానించి మెమెంటో ఇచ్చి 13 మందిని సన్మానించడం జరిగింది. ఈకార్యక్రమంలో రెసిడెంటిల్ స్కూల్ ప్రిన్సిపాల్ గారు మాట్లాడుతూ మా స్కూల్ టీచర్స్ ను గ్రేడ్స్ సంస్థ డాక్టర్ శేషాద్రి గారు అతిథి గా విచ్చేసి టీచర్స్ ను వంట వారిని సన్మానించడం ఎంతో అభినందనీయం అని అన్నారు. ఇంకా ఈ సమావేసం లో crp సుశీల, హైస్కూల్ పీడీ గిరిజ గారు మహిళల గురించి మాట్లాడారు. ఈ కార్యక్రమంలో టీచర్స్, విద్యార్థులు పాల్గొనడం జరిగింది.

## వినాయక స్వామివారిని దర్శించుకున్న నారా గిరీష్



పూతలపట్టు కానిపాకం మార్చి 9 మనం న్యూస్: శ్రీ స్వయంభు వరసిద్ధి వినాయక స్వామిని చంద్రగిరి మాజీ శాసన సభ్యులు కీర్తిశేషులు నారా రామ్మూర్తి నాయుడు కుమారుడు సోమవారంనారా గిరీష్ స్వామివారిని దర్శించుకున్న వీరికి స్వాగతం పలికి దర్శన ఏర్పాట్లు చేసి స్వామి వారి తీర్థప్రసాదాలు అందజేసిన దేవస్థానం చైర్మన్ మణి నాయుడు ఈ కార్యక్రమంలో ఆలయ ఏఈఓ రవీంద్రబాబు, సూపర్డెంట్ వాసు, స్థానిక నాయకులు, తదితరులు ఉన్నారు.


## ప్రజలకు నాణ్యమైన పరిష్కారం చూపాలి

- ప్రజా సమస్యల పరిష్కార వేదిక అర్జీలను గడువులోపు పరిష్క రించడం పై సంబంధిత అధికారులు ప్రత్యేక దృష్టి పెట్టాలి
- రోజు నిర్వహించిన పి జి ఆర్ఎస్ కార్యక్రమం నందు ప్రజల నుంచి వివిధ సమస్యల పై 96 వినతులు స్వీకరించాం : జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్



(చిత్తూరు, మార్చ్ 09,మం న్యూస్,) : పిజిఆర్ ఎస్ లో ప్రజల నుండి అందిన అర్జీలను క్షుణ్ణంగా పరిశీలించి నాణ్యమైన పరిష్కారానికి చర్యలు తీసుకోవాలి. అర్జీదారుల ఇచ్చిన వినతులపై నిర్దేశించిన గడువు లోపుగా వారు సంతృప్తి చెందే విధంగా పరిష్కరించాలి జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్ అధికారులను ఆదేశించారు. సోమవారం స్థానిక కలెక్టరేట్లోని PGRS కార్యక్రమంలో భాగంగా ప్రజల నుంచి వినతలు స్వీకరించారు. ఈ కార్యక్రమంలో డి ఆర్ ఓ మోహన్ కుమార్, డిప్యూటీ కలెక్టర్ కరుణ కుమారి, చిత్తూరు ఆర్ డి ఓ శ్రీనివాసులు, వివిధ శాఖల జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రజా సమస్యల పరిష్కార వేదిక అర్జీల పరిష్కారం నాణ్యతగా ఉండాలని అయా శాఖల జిల్లా అధికారులను ఆదేశించారు. గడువు ముగిసేలోగా అర్జీలను పరిష్కరించేందుకు ప్రత్యేక దృష్టి సారించాలన్నారు. ఎలాంటి పెండింగ్ ఉంచకుండా ఎప్పటికప్పుడు అర్జీలను పరిష్కరించాలని, ఇందులో ఎలాంటి అలసత్వం ఉండరాదన్నారు. ఈరోజు పిజిఆర్ఎస్ కార్యక్రమంలో నందు ప్రజల నుంచి 96 వినతలు స్వీకరించారుమొత్తం : 96రెవిన్యూ మరియు సర్వే శాఖ 59, పంచాయతీ రాజ్ 2, పోలీస్ 6, డీఈవో 2, డిఆర్డిఏ 15, సివిల్ సప్లై 2, విద్యుత్ శాఖ 2, అనిమల్ హస్బంద్రీ 2, డ్వామా 2, రిజిస్ట్రేషన్ అండ్ స్టాంప్స్ 2, ఏపీ ఎస్ ఆర్ టీ సి 2, వివిధ ప్రాంతాల నుండి వచ్చిన అర్జీదారులు సమస్యల ను జిల్లా కలెక్టర్, ఆర్డీ ఓ, డిప్యూటీ కలెక్టర్ లకు అందజేశారు. ఈ కార్యక్రమంలో వివిధ శాఖలకు సంబందించిన జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## మొగిలేశ్వర స్వామి ఆలయంలో సర్ప దోష నివారణ పూజలు



బంగారుపాళ్యం మార్చ్ 9. మనం న్యూస్. శ్రీ మొగిలేశ్వర స్వామి ఆలయంలో సోమవారం ఉదయం 7:30 నుండి 9 గంటల వరకు ఆలయంలో సర్ప దోష నివారణ పూజలు నిర్వహిస్తున్నట్లు ఆలయ కార్య నిర్వహణ అధికారి మునిరాజు. ఆలయ ధర్మకర్త ఎం. బి. విజయకుమార్ నాయన వారు సోమవారం తెలిపారు. ఆలయ సాంప్రదాయపకరం ఆలయ అర్చకులు గంగాధరం గురుకుల. రెడ్డప్ప గురుకుల. అష్టోత్తర గురుకుల. సోమేశ్వర గురుకుల. ఆలయం శుభ్రపరిచి ఆలయానికి మండలంలోని మొగిలి. మొగిలి వారి పల్లి. బలిజిపల్లి. టేకుమంద. బంగారుపాళ్యం. ఇందిరమ్మ కాలనీ. జిల్లాలోని పలమనేరు. చిత్తూరు. బైరెడ్డిపల్లి. కుప్పం. జిల్లా గార్జిల్లా అన్నమయ్య జిల్లా. బాలాజీ జిల్లా. రాష్ట్రముగా రాష్ట్రం తమిళనాడు కర్ణాటక రాష్ట్రాల నుండి. సోమవారం కాడముతో ముగిలేశ్వర స్వామి ఆలయంలో మహిళా భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని సర్ప దోష నివారణ పూజలు ఘనంగా నిర్వహించుకు న్నారు. ఆలయానికి తరలివచ్చిన భక్తులకు ఆలయ సిబ్బంది. ఆలయ ఇన్స్పెక్టర్ శరవణ. మధు. బాలాజీ. భక్తులకు అన్ని వసూలు ఏర్పాటు చేశారు. ఆలయం తరలివచ్చిన భక్తులకు ఆలయ సిబ్బంది ఆధ్వర్యంలో మహిళా భక్తులకు పసుపు కుంకుమ ప్రసాదాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో పలువురు భక్తులు పాల్గొన్నారు

## స్నేహితుడి కుటుంబానికి 24 వేల ఆర్థిక సాయం



పాకాల,మార్చి 9,మనం న్యూస్ :పాకాల మండలం, ఉప్పరపల్లి గ్రామానికి చెందిన ఎన్. రెడ్డి సుధాకర్ గత నెల ఫిబ్రవరి 23 న మరణించడం జరిగింది.. అతనికి 6 వ తరగతి చదివే ఒక కొడుకు, 9 వ తరగతి చదివే ఒక కూతురు ఉన్నారు.. చిన్ననాటి స్నేహితులు 6 వ తరగతి నుండి 10 వ తరగతి వరకు పాకాల ప్రభుత్వ పాఠశాలలో చదువుకున్న తోటి విద్యార్థులు (1988- 1993) రెడ్డి సుధాకర్ కుటుంబానికి 24, 000/- రూపాయలు ఆర్థిక సాయం అందజేశారు.అర్థాంతరంగా చనిపోయిన తమ స్నేహితుడి కుటుంబ సభ్యులకు సానుభూతి తెలిపారు.. ఉప్పరపల్లి గ్రామ పినపెద్ద గంగు లయ్య , రామకృష్ణ తదితరుల సమక్షం లో డబ్బుల ను స్నేహితుడి పిల్లలకు అందించారు కార్యక్రమంలో స్థానిక స్నేహితులు సురేష్, రాంబాబు, మాధవ పాల్గొన్నారు.

## మహిళలూ...
## మీరే మహారాణులు...! ఎంఈఓ సత్యనారాయణ

- చిన్నగొట్టిగల్లు లో ఘనంగా జాతీయ మహిళా దినోత్సవ వేడుకలు



చిన్నగొట్టిగల్లు మార్చి 9 మనం న్యూస్: మహిళలూ మీరే మహారాణులు అంటూ చిన్నగొట్టిగల్లు మండల విద్యాశాఖ అధికారి సత్యనారాయణ అభిప్రాయపడ్డారు. ఆదివారం జాతీయ మహిళా దినోత్సవ సందర్భంగా ఎంఈ ఓ సత్యనారాయణ పలువురు మహిళలను ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మహిళలు సృష్టి కి మూలమన్నారు. అలాంటి మహిళల్ని గౌరవించడం మన అందరి భాద్యత అన్నారు. స్త్రీ ఎక్కడ పూజించబడుతారో అక్కడ అభివృద్ధి సాధ్యమవుతుంద న్నారు. ఎంఈఓ2 గోపీనాథ్ మాట్లాడుతూ మహిళలు ఆర్థికంగా అభివృద్ధి చెందినప్పుడే సాధికారత సాధ్యమవుతుంది అన్నారు. మహిళ అభ్యుదయం కోసం ప్రభుత్వం అనేక సంక్షేమ కార్యక్రమాలను అమలు చేస్తున్నదని అన్నారు.స్త్రీలు తలచుకొంటే సాధించలేనిది అంటూ ఏది ఉండదన్నారు.అనంతరం పలువురు మహిళా ఉపాధ్యా యునిలకు శాలువాలు కప్పి పుష్ప గుచ్చాలను అందించి అభినందించారు.

## చిన్నగొట్టిగల్లు సిహెచ్‌సి డాక్టర్ గా వెంకట క్రష్యాప్ వర్మ భాధ్యతలు



చిన్నగొట్టిగల్లు మార్చి 9మనం న్యూస్: యర్రా వారి పాలెం మండల ప్రజా పరిషత్ కార్యాలయ ఏ ఓ గా పని చేస్తున్న చిక్కిలి మదనమోహన్ రాజు కుమారుడు డాక్టర్ "చిక్కిలి వెంకట క్రష్యాప్ వర్మ చిన్నగొట్టిగల్లు సి హెచ్ సి నందు డాక్టర్ గా సోమవారం బాధ్యతలు చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజలందరికి మెరుగైన వైద్య సేవలు అందిస్తాన్నారు. అనంతరం పలువురు తమ అభినందనలు తెలిపారు.ఈ కార్యక్రమంలో మెడికల్ ఆఫీసర్ శ్రీధర్ కుమార్ ఏ ఓ సతీష్ కుమార్. డిప్యూటీ ఎంపీడీవో మురళి ఇన్చార్జి డిప్యూటీ ఎంపీడీవో వెంకటేశులు.డిజిటల్ అసిస్టెంట్ వెంకటేశ్వర రెడ్డి ,నాగేశ్వర్ రెడ్డి. రోషన్ జమీర్ తదితరులు పాల్గొన్నారు

## రోడ్డు ప్రమాదంలో వ్యక్తి దుర్మరణం



చిన్నగొట్టిగల్లు మార్చి 9 మనం న్యూస్: మదనపల్లి -తిరుపతి హైవే రోడ్డు లో అతివేగంగా దూసుకొస్తున్న ద్విచక్ర వాహనం, ఒక పాదాచారుని డీ కొట్టడంతో, ఆ వ్యక్తి అక్కడికక్కడే మృతి చెందిన సంఘటన చిన్నగొట్టిగల్లు చెరువు కట్ట సమీప ప్రాంతంలో చోటుచేసుకుంది. సోమవారం భాకరాపేట పోలీసులు తెలిపిన సమాచారం మేరకు వివరాలు ఇలా ఉన్నాయి. రొంపిచర్ల మండలం గానుగ చింత దాసరి గూడెంకు చెందిన తుపాకుల సుబ్బ రామయ్య గొడుగులు వ్యాపారం చేసుకుని భాకారపేటలో జీవనం సాగించే వారు. తుపాకుల సుబ్బరామయ్య వ్యాపారం నిమిత్తం చిన్నగొట్టిగల్లు నుంచి భాకరాపేటకు తిరిగి వస్తుండగా ,చిక్ బల్లాపూర్ చింతామణికి చెందిన రమేష్ వంశీకృష్ణ, వేణులు అనే ఇద్దరు స్నేహితులు చింతామణి నుంచి తిరుమలకు కె ఏ 67జే 9329 నెంబర్ గల తమ హిమాలయ ద్విచక్ర వాహనంలో అతివేగంగా వచ్చి ఢీ కొట్టడంతో తుపాకుల సుబ్బ---

## మహిళా యువ కాపునాడు తంబళ్లపల్లి అధ్యక్షురాలిగా సుమతి



కురబలకోట, మార్చి 9, మనం న్యూస్:తంబళ్లపల్లి నియోజకవర్గ మహిళా యువ కాపునాడు అధ్యక్షురాలిగా మండలంలోని పూజారివారిపల్లికి చెందిన జె. సుమతిని నియమించినట్లు యువ కాపునాడు పార్లమెంట్ అధ్యక్షులు శెట్టి సీతారాం తెలిపారు. ఆమె నియామకం పట్ల పలువురు హర్షం వ్యక్తం చేశారు.ఈ సందర్భంగా నూతన అధ్యక్షురాలు సుమతి మాట్లాడుతూ మహిళల అభివృద్ధి, సాధికారత కోసం కృషి చేస్తానని తెలిపారు. ముఖ్యంగా మహిళలల సమస్యల పరిష్కారానికి కట్టుబడి పనిచేస్తానని అన్నారు. తనపై నమ్మకంతో ఈ బాధ్యతలను అప్పగించిన యువకాపనాడు నాయకత్వానికి కృతజ్ఞతలు తెలిపారు.

## సీఎంఆర్ఎఫ్ తో పేద కుటుంబాలను ఆదుకుంటున్నాం

- ఎమ్మెల్యే పులివర్తి నాని
- 5 మంది బాధితులకు రూ57లక్షల సీఎంఆర్ఎఫ్ చెక్కులు పంపిణీ.



రామచంద్రాపురం :చంద్రగిరి నియోజకవర్గంలో ఆరు మండలాలలో అనారోగ్యం, ఇతర సమస్యలతో ఇబ్బందులుపడి ఆర్థికంగా చితికిన కుటుంబాలను ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా ఆదుకుంటున్నామని ఎమ్మెల్యే పులివర్తి వెంకట మణి ప్రసాద్ ( నాని) అన్నారు. సోమవారం తిరుపతి రూరల్ మండలం రఘునాథ రిసార్ట్స్ లోని నియోజకవర్గ టిడిపి కార్యాలయంలో బాధితులకు సీఎంఆర్ఎఫ్ చెక్కులను పంపిణీ చేశారు. గ్రామాల పర్యటన సందర్భంగా బాధితులు తమ సమస్యలను ఎమ్మెల్యే పులివర్తి నానికి చెప్పుకున్నారు. ఎమ్మెల్యే పులివర్తి నాని బాధితుల దరఖాస్తులను ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు దృష్టికి తీసుకెళ్లగా నియోజకవర్గంలోని 15 మంది బాధితులకు రూ.57 లక్షల 26 వేల రూపాయలు ప్రభుత్వం సీఎంఆర్ఎఫ్ నిధులు మంజూరు చేసిందని తెలిపారు. కష్టకాలంలో మా కుటుంబాలను ఆదుకున్న రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్, ,ఐటీ శాఖ మంత్రి నారా లోకేష్, ఎమ్మెల్యే పులివర్తి నానిలకు ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఎమ్ ఎస్ ఎం ఈ రాష్ట్ర డైరెక్టర్ ఎన్ చిన్నబాబు మేకల తిరుమలరెడ్డి సి జనార్దన్ చౌదరి, నీలకంఠ చౌదరి,, పసుపులేటి విజయ్ కుమార్, సాయి రెడ్డి, బి ధనుంజయులు, బండి విజయ్ కుమార్ రెడ్డి, వెంకటేష్ నాయుడు, మధుసూదన్ రెడ్డి, ఆకా దేవరాజులు, బండి రమణారెడ్డి జవహర్ రాయల్, గుర్రం దేవరాజు రెడ్డి నాయకులు పాల్గొన్నారు.

## సెవెన్ హిల్స్ ఫార్మసీ కళాశాలలో
## 41 మంది విద్యార్థులు ఉద్యోగాలకు ఎంపిక



రామచంద్రపురం : సెవెన్ హిల్స్ ఫార్మసీ కళాశాలలో ని 41 మంది విద్యార్థులకు అపోలో ఫార్మసిస్ మెడికల్స్ కంపెనీలో ఉద్యోగాలకు ఎంపికైనట్లు కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ ఎం నిరంజన్ బాబు తెలిపారు. సోమవారం సెవెన్ హిల్స్ ఫార్మసీ కళాశాలలో క్యాంపస్ సెలక్షన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులకు స్కిల్స్, కెరియర్ గైడెన్స్ పై రాత పరీక్షలు, మౌఖిక పరీక్షలు నిర్వహించారు. ఈ పరీక్షలలో ఎంపికైన విద్యార్థులకు అపాయింట్మెంట్ ధ్రువపత్రాలను అందజేశారు. ఎంపికైన విద్యార్థులకు ఆకర్షణీయమైన వేతనాలు అందజేస్తామని అపోలో ఫార్మసీ ప్రవేట్ లిమిటెడ్ సమస్త ప్రతినిధులు వాసు, ప్రతాప్ నాయక్, కిరణ్ తేజశ్రీలు తెలిపారు. ఉద్యోగాలకు ఎంపికైన విద్యార్థులకు కళాశాల యాజమాన్యం అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కళాశాల వైస్ ప్రిన్సిపల్ ప్రసన్నరాజు, కరస్పాండెంట్ సుమలత, బోధన, బోధ నేతర సిబ్బంది, విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు

## జనసేన ఉద్యమి సభ్యత్వ నమోదు పై సమీక్ష సమావేశం

- మహిళలకు చీరల పంపిణీ



శ్రీకాళహస్తి, మార్చి 9, మనం న్యూస్: తిరుపతి జనసేన పార్టీ ఎమ్మెల్యే, తిరుపతి పార్లమెంట్ ఉద్యమ ఆర్డినేటర్ ఆరణి శ్రీనివాసులు ఉద్యమి సభ్యత్వ నమోదు కార్యక్రమం నిమిత్తం, శ్రీకాళహస్తీశ్వర స్వామి వారి దేవస్థానం చైర్మన్ కొట్టే సాయి ప్రసాద్ ఆధ్వర్యంలో శ్రీకాళహస్తి పట్టణంలోని సీఎం ఫంక్షన్ హాల్ లో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో శ్రీకాళహస్తి మరియు సత్యవేడు నియోజ కవర్గాలకు చెందిన జనసేన పార్టీ నాయకులు, కార్యకర్తలు మరియు వీర మహిళలు పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఇటీవల నిర్వహించిన ఇంటర్నేషనల్ Women's Day పురస్కరించుకుని చైర్మన్ కొట్టే సాయి ప్రసాద్ ఎమ్మెల్యే ఆరణి శ్రీనివాసులు చేతుల మీదగా మహిళలకు చీరలు పంపిణీ చేశారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా తిరుపతి జనసేన పార్టీ పట్టణ అధ్యక్షులు రాజా రెడ్డి, సత్యవేడు జనసేన పార్టీ ఇంచార్జ్ లావణ్య కుమార్, జనసేన పార్టీ ఉమ్మడి చిత్తూరు జిల్లా కార్యదర్శి జయప్రకాశ్, శ్రీకాళహస్తి పట్టణ నాయకులు గరికపాటి చంద్రతో పాటు ఇతర జనసేన పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.


## మండలం స్థాయి అధికారులతో సమీక్షా సమావేశం - ఎమ్మెల్యే పులివర్తి నాని




తిరుపతి మార్చి 9 మనం న్యూస్: తిరుపతి రూరల్ మండల ఎంపీడీవో కార్యాలయంలో మండలం స్థాయి అధికారులతో సమీక్షా సమావేశం ను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో చంద్రగిరి ఎమ్మెల్యే పులివర్తి నాని పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే పులివర్తి నాని మాట్లాడుతూ ఏ ప్రభుత్వ అధికారిని నా సొంత పనులకు ఏనాడు ఉపయోగించుకోలేదని, అవినీతి చేయమని నేను ప్రోత్సహించను.. అలాంటి అధికారులను నేను వదలను అని ఎమ్మెల్యే అన్నారు.చంద్రగిరి నియోజకవర్గం నుండి అత్యధిక పంచాయతీలు జాతీయస్థాయి పురస్కారాలు అందుకునే విధంగా అధికారులు పనిచేయండి ప్రభుత్వ ఉద్యోగులుగా ప్రజలకు సహకరించాలని, నిబంధనలకు విరుద్ధంగా పనిచేయకండి... వివాదాలకు దూరంగా ఉండండి... తప్పులు చేయకండి... ప్రభుత్వానికి మంచి పేరు వచ్చే విధంగా పని చేయండని అధికారులకు తగు సూచనలు ఇచ్చారు .అలాగే కూటమి ప్రభుత్వం వచ్చిన 18 నెలల కాలంలో రూరల్ మండలంలో జరిగిన ,జరుగుతున్న అభివృద్ధి పనులు పై అధికారులతో చర్చించారు. తిరుపతి రూరల్ మండలంలో ప్రభుత్వభూముల అన్యాక్రాంతంపై తక్షణం స్పందించి అక్రమ కట్టడాలను తక్షణమే తొలగించాలని, ముఖ్యంగా తుమ్మలగుంటలో అభివృద్ధి జరగనీయడం లేదు... స్టేడియం, జిమ్ లీజుకు తీసుకున్న గుర్తేదారులు పన్నులు చెల్లించడం లేదని, తుమ్మల గుంట పంచాయతీలో గుత్తేదారులు కట్టాల్సిన విద్యుత్ బకాయిలు ..... పంచాయతీ నిధులతో కట్టడం విడ్డూరంగా ఉందన్నారు. తుమ్మలగుంట పంచాయతీలో కొన్ని సంవత్సరాలుగా ఇల్లు కట్టుకొని ఉన్న పేదలకు మీటర్లు ఇవ్వకుండా వైసిపి నాయకులు అడ్డుపడుతున్నారు...వారికి మీటర్లు ఇచ్చే బాధ్యత నేను తీసుకుం టాను. వేసవి కాలాన్ని దృష్టిలో పెట్టుకొని పంచాయతీలలో త్రాగునీటి సమస్యలు తక్షణమే పరిష్కరించాలని సెక్రటరీలకు ఆదేశాలు జారీ చేశారు.ఉపాధి హామీ పనులలో ఇంకా దొంగ మస్టర్లు రాస్తున్న సిబ్బంది పద్ధతి మార్చుకోండి. పంచాయతీలలో అభివృద్ధి నాకు ముఖ్యం .... ఇంటి పన్నులు విధిగా వసూలు చేయండి... ఆ నిధులు జాగ్రత్తగా ఖర్చు చేయండని, ప్రభుత్వ భూములను ప్రజా అవసరాలకు మాత్రమే వినియోగిద్దామన్నారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే పులివర్తి నాని మీకు ఏ సమస్యలు ఉన్న నా దృష్టికి తీసుకురండి అన్నారు.

## కోలా ఆనంద్ ఆధ్వర్యంలో
## దయాకర్ రెడ్డి పుట్టినరోజు వేడుకలు

- రాడిసన్ బ్లూ రిసార్ట్ లో దయాకర్ రెడ్డి జన్మదిన వేడుకలు



శ్రీకాళహస్తి, మార్చి 9,మనం న్యూస్: భారతీయ జనతా పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సన్నారెడ్డి దయాకర్ రెడ్డి 46వ జన్మదిన వేడుకలు మహాబలిపురం బీచ్ సమీపంలోని రాడిస్సన్ బ్లూ రిసార్ట్ టెంపుల్ బే లో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమం భారతీయ జనతా పార్టీ రాష్ట్ర ఉపాధ్యక్షులు కోలా ఆనంద్ కుమార్ ఆధ్వర్యంలో జరిగింది.ఈ వేడుకలకు ముఖ్య అతిథిగా భారతీయ జనతా పార్టీ రాష్ట్ర అధ్యక్షులు పీవీఎన్ మాధవ్ హాజరై దయాకర్ రెడ్డిని శాలువాతో సత్కరించి, పూలమాలలు వేసి కేక్ కట్ చేయించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ దయాకర్ రెడ్డి పార్టీ కోసం అలుపెరుగని పోరాట యోధుడిగా అహర్నిశలు కృషి చేస్తున్నారని కొనియాడారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, రాయలసీమ జోన్ ఇంచార్జి నాగోతు రమేష్ నాయుడు, జిల్లా ఉపాధ్యక్షులు మేళాగారం సుబ్రమణ్యం రెడ్డి, సీనియర్ నాయకులు కోలా గోవర్ధన్, వినోద్ బాలాజీ, మోహన్ రాజు తదితరులు పాల్గొని దయాకర్ రెడ్డి గారికి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.

## టీవీ డిబేట్ లలో ఏది పడితే అది మాట్లాడకండి

- సీనియర్ పొలిటీషియన్ అండ్ అన్నలిస్ట్ ఆముదాల శ్రీహరి విజ్ఞప్తి.



తిరుపతి ప్రెస్ క్లబ్ మార్చ్ 9 మనం న్యూస్ : టీవీ డిబేట్స్ లలో,వివిధ ప్రచార మాధ్యమాలలో రాజకీయలపై అర్థరహితమైన చర్చలు జరుగుతున్నాయని సీనియర్ పొలిటీషియన్ అండ్ అనలిస్ట్ ఆముదాల శ్రీహరి సోమవారం తిరుపతి ప్రెస్ క్లబ్ లో జరిగిన విలేకరుల సమావేశంలో చెప్పారు. ఆంధ్రప్రదేశ్ లొ చంద్రబాబు నాయుడు అరెస్టు తర్వాత రాజకీయాలు మారాయని, అటువంటి క్లిష్ట పరిస్థితులలో చంద్రబాబుకి,కుటుంబానికి, తెలుగుదేశం పార్టీకి అండగా నిలిచిన వ్యక్తి పవన్ కళ్యాణ్ అని పేర్కొన్నారు.ఇప్పుడు ప్రసార మాధ్యమాలలో చంద్రబాబు నాయుడు ఉప ప్రధాని అవుతారని,నారా లోకేష్ ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి అవుతారని డిబేట్లు లొ చర్చించడం మంచిది కాదని,అవి ఊహాజనితము మాత్రమే అన్నారు.కూటమి ప్రభుత్వం ఆలయన్స్ లొ భాగంగా చూస్తే ఓటు బ్యాంకు ఏ పార్టీకి వచ్చిందో అర్థం అవుతుందని, దానిని పరిగణిలోకి తీసుకొని రాజకీయాలు మాట్లాడాలని విశ్లేషకులకు విజ్ఞప్తి చేశారు. పవన్ మద్దతు లేకుంటే కూటమి ప్రభుత్వం లేదని చెప్పకనే చెప్పారు.ఎన్డీఏ ప్రభుత్వం జనసేన అధ్యక్షులు పవన్ కళ్యాణ్ కి భవిష్యత్తులో ముఖ్యమైన పదవి ఇచ్చే ఆలోచనలో ఉందని పేర్కొన్నారు.

# ఎస్సీ ఎస్టీ సబ్ ప్లాన్ నిధులు దారి మళ్లించొద్దు

- ప్రైవేట్ రంగంలో రిజర్వేషన్లు తప్పనిసరి చేయాలి
- దళిత హక్కుల పోరాట సమితి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కరువది సుబ్బారావు



శ్రీకాళహస్తి, మార్చి 9,మనం న్యూస్,

దేశంలో జరుగుతున్న పరిణామ క్రమంలో ఎస్సీ ఎస్టీ బీసీ మైనారిటీలకు ప్రైవేట్ రంగంలో రిజర్వేషన్లు తప్పకుండా కల్పించే విధంగా రాష్ట్ర ప్రభుత్వం బాధ్యత తీసుకోవాలని దళిత హక్కుల పోరాట సమితి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కరువది సుబ్బారావు డిమాండ్ చేశారు సోమవారం శ్రీకాళహస్తి పట్టణంలోని అంబేద్కర్ భవన్లో ప్రవేట్ రంగంలో రిజర్వేషన్ల నేను అంశంపై బి నాగభూషణం అధ్యక్షతన సదస్సు జరిగింది ఈ సదస్సుకు ముఖ్య అతిథిగా విచ్చేసిన కరువది సుబ్బారావు మాట్లాడుతూ రోజురోజుకీ అసమానతలు పెరుగుతున్నాయి తప్ప మనుషుల మధ్య సమానత్వం కనుమరుగవుతుంద న్నారు . డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ఆశించిన ప్రకారం సమాజంలో మార్పు రాలేనందువలన ప్రభుత్వ సంస్థలన్నీ ప్రవేట్ సంస్థలు గా మారిపోతున్న తరుణంలో దళిత గిరిజన బడుగు బలహీన వర్గాల పేదల అభ్యున్నతి జరగాలంటే తప్పనిసరి పరిస్థితులలో ప్రవేట్ రంగం అన్నది ప్రాధాన్యత పెరుగుతున్న క్రమంలో కింది కులాల అభివృద్ధి కోసం ప్రైవేట్ రంగంలో రిజర్వేషన్లు కల్పించి పేదల అభ్యున్నతికి పాటు పడాల్సిన బాధ్యత ప్రభుత్వాలపై ఉందన్నారు కానీ గ్రామీణ ప్రాంతాల్లో పేదలు రోజురోజుకీ దయనీయమైన జీవితాన్ని గడుపుతున్నారని వేలాదిమంది దళిత గిరిజనులు చదువుకున్న నిరుద్యోగులు రోడ్ల వెంబడి తిరుగుతూ అనేక రకాల అసాంఘిక కార్యకలాపాలకు ఆకర్షితులవుతున్నారే తప్ప సరైన దారిలో జీవనం సాగించలేకపోతున్నారన్నారు గతంలో జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వం ఏ విధానాలను అమలు చేస్తున్నదో అదే విధానాలను కూటమి ప్రభుత్వం మతోన్మాద భావజాలంతో మనువాద సిద్ధాంతాన్ని ప్రజలపై రుద్దే విధంగా చేస్తున్నదని దుయ్యబట్టారు దళితక్కువ పోరాట సమితి రాష్ట్రవ్యాప్త ఆందోళనలో కొనసాగించే క్రమంలోనే ఏప్రిల్ 19వ తేదీన విజయవాడ నగరంలో జరిగే దళిత కుల పోరాట సమితి రాష్ట్ర మహాసభలను జయప్రదం చేయాలని ఆయన పిలుపునిచ్చారు ఎస్వీ యూనివర్సిటీ విశ్రాంతి ప్రిన్సిపల్ డాక్టర్ సవరయ్య మాట్లాడుతూ 78 సంవత్సరాల స్వతంత్ర భారత దేశంలో దళితుల బతుకులు దయనీయంగా మారాయి అన్నారు అనేక దళిత గ్రామాల్లో కనీసం స్మశానాలు కూడా లేవని స్మశానాల నిర్మాణం కోసం అంబేద్కర్ భవన్లో నిర్మాణం కోసం విజ్ఞానాలయాలు ఏర్పాటు చేయడం కోసం ఎస్సీ ఎస్టీ సబ్ ప్లాన్ నిధులు ఉపయోగించాలి కానీ ప్రభుత్వాలు ఎస్సీ ఎస్టీ సబ్ ప్లాన్ నిధులు దారిమళ్లిస్తూ ఎవరి కోసమైతే ఆ నిధులను కేటాయిస్తారో వారికి ఖర్చు చేయకుండా దుబారా చేస్తున్నారని మండిపడ్డారు చదువుకున్న విద్యార్థులు వేలాదిమంది ప్రైవేట్ రంగం వైపు పరుగులు తీసిన అక్కడ కూడా ఉద్యోగాలు లేకుండా నిరసించి పోతున్నారని దీనంతటికీ ప్రధాన కారణం పాలకుల వైఫల్యమైన అని అన్నారు ప్రైవేట్ రంగంలో రిజర్వేషన్లు ఎస్సీ ఎస్టీ సబ్ ప్లాన్ నిధులు సక్రమంగా అమలు చేయాల్సిన బాధ్యత ప్రభుత్వాలపై ఉందని తెలియజేయడానికి దళిత హక్కుల పోరాట సమితి నాయకత్వం పెద్ద ఎత్తున పోరాటాలు చేయడం అభినందనీయమన్నారు అందుకోసం దళిత గిరిజన బడుగు బలహీన వర్గాల పేదలు ఐక్యంగా పోరాటాలు చేయాలని ఆయన సూచించారు సిపిఐ జిల్లా కార్యదర్శి పి మురళి మాట్లాడుతూ దళితులపై నేటికీ రకరకాలుగా వివక్షతకు గురి చేస్తూ వారిపై దాడులు చేస్తూ మానసికంగా హింసిస్తున్నారని దీనిపై పోలీసులుగా ఏకపక్ష ధోరణితో వ్యవహరిస్తూ దళితులకు తీరని అన్యాయమే చేస్తున్నారే తప్ప దళితులకు ఏ పోలీస్ స్టేషన్లో కూడా న్యాయం జరగడం లేదని అందుకు తగిన గ్రామీణ ప్రాంతాల్లో జరిగిన తగాదాలను కొన్ని ఉదాహరణగా చూపెట్టారు దళిత హక్కుల పోరాట సమితి చేస్తున్న పోరాటాలకు సిపిఐ తమ వంతు అన్ని రకాల సహాయ సహకారాలు అందించి ఉద్యమం బలపరచడానికి కావలసిన సూచనలు చేశారు ఈ సదస్సులో జై భీమ్ ఆర్మీ వ్యవస్థాపక అధ్యక్షులు పులి శ్రీకాంత్ ఆంధ్ర ప్రదేశ్ ప్రజానాట్యమండలి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చిన్నం పెంచలయ్య దళిత హక్కుల పోరాట సమితి జిల్లా అధ్యక్షా ప్రధాన కార్యదర్శి లు బి నాగభూషణం, చిన్నం కాళయ్య ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు జే తులసి రాజన్ సహాయ కార్యదర్శి మించిన శివకుమార్ పి బాలకృష్ణయ్య ఆర్ బలరాం నాగేశ్వరరావు ఆంధ్రప్రదేశ్ ప్రజానాట్యమండలి జిల్లా అధ్యక్షురాలు సి చారులత తదితరులు పాల్గొన్నారు

# రాష్ట్ర ఆర్థిక వ్యవస్థను అస్తవ్యస్తం చేసిన అప్పటి వైసీపీ ప్రభుత్వం

- మాజీ ఎమ్మెల్సీ గౌనివారి శ్రీనివాసులు



శాంతిపురం మండలం మార్చి 9 మనం న్యూస్ :ష్ట్ర ఆర్థిక వ్యవస్థను అస్తవ్యస్తం చేసి, ఇష్టారాజ్యంగా అప్పులు చేసింది చాలక తాను చేసిన అప్పుల బురదను కూటమి ప్రభుత్వంపై వేయాలని జగన్ రెడ్డి ప్రయత్నిస్తు న్నాడు అని మాజీ శాసన మండలి సభ్యులు రాష్ట్ర తెలుగుదేశం పార్టీ అధికార ప్రతినిధి గౌనివారి శ్రీనివాసులు అన్నారు. కాగ్ నివేదిక ప్రకారం 2024-25 ఆర్థిక సంవత్సరానికి మొత్తం అప్పు రూ.81,071 కోట్లు. ఈ మొత్తం అప్పు కూటమి ప్రభుత్వమే చేసినట్లు వైసీపీ, అవినీతి పత్రిక సాక్షి దుష్ప్రచారం చేస్తున్నాయి అని అన్నారు.కాగ్ నివేదిక 2024 25 మొత్తం ఆర్థిక సంవత్సరాన్ని కవర్ చేస్తుంది. అందువల్ల, అప్పుల సంఖ్య 2024 ఏప్రిల్, మే నెలలో తీసుకున్న అప్పులు కూడా ఉంటాయి.ఏప్రిల్, మే నెలలో రాష్ట్రంలో వైసీపీ ప్రభుత్వం అధికారంలోనే ఉంది. 2024 జూన్ నెలలో కూటమి ప్రభుత్వం రాష్ట్రంలో అధికారంలోకి వచ్చింది.కొత్త ప్రభుత్వం అధికారంలోకి రాక ముందు తీసుకున్న అప్పులు 2024 25 ఆర్థిక సంవత్సరపు మొదటి రెండు నెలల్లో, గత ప్రభుత్వం రిజర్వ్ బ్యాంకు నుండి భారీ రుణాలు తీసుకుంది. కాగ్ నివేదికలో 2024 25 ఆర్థిక సంవత్సరానికి పేర్కొన్న మొత్తం అప్పు రూ.81,071 కోట్లు. ఏప్రిల్, మే నెలలో జగన్ ప్రభుత్వం రూ.27,205 కోట్లు అప్పు తెచ్చింది.2024 జూన్ నెల నుండి 2025 మార్చి నెలల మధ్య కూటమి ప్రభుత్వం చేసిన అప్పు రూ.53,866 కోట్లు మాత్రమే అని తెలిపారు.వైసీపీ ప్రభుత్వం 2 నెలల్లో సుమారు 33.5% అప్పు చేసింది. మిగతా 66.5% అప్పును 10 నెలల వ్యవధిలో కూటమి ప్రభుత్వం చేసింది.వైసీపీ నుండి వారసత్వంగా వచ్చిన అప్పుల భారం మాత్రమే అన్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి రావడంతో పాటు వారసత్వంగా అప్పులు కూడా వచ్చాయి. దీని వలన ప్రభుత్వంపై అప్పుల భారం పడింది.జగన్ రెడ్డి చేసిన రూ.9.74 లక్షల కోట్ల అప్పులు, బకాయిలకే కూటమి ప్రభుత్వం ఏటా రూ.71,881 కోట్లు చెల్లింపులు చేసింది. జగన్ చేసిన అప్పులకు వడ్డీలు చెల్లించడానికి కూటమి ప్రభుత్వం అప్పులు చేస్తుంటే వైసీపీ ప్రచారం చేస్తుంది. రాష్ట్ర ప్రభుత్వం 2024 జూలై నుండి 2025 మార్చి వరకు 9 నెలలలో రూ.16,141 కోట్లను మూలధన వ్యయంపై ఖర్చు చేసింది.మొదటి మూడు నెలల్లో అంటే ఏప్రిల్, మే, జూన్ నెలల్లో వైసీపీ ప్రభుత్వం వాస్తవంగా ఏ చెల్లింపులు చేయలేదు.2025-26 ఆర్థిక సంవత్సరానికి ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం రూ.40,636 కోట్ల మూలధన వ్యయ లక్ష్యాన్ని నిర్దేశించింది.ప్రస్తుత ఎన్ డి ఏ ప్రభుత్వము రాష్ట్ర ఆర్థిక వ్యవస్థను మెరుగుపరిచి, పెండింగ్లో ఉన్న అప్పులను చెల్లించడం పై దృష్టి పెట్టింది.మొదటి ఏడాదిలోనే, గత ప్రభుత్వం బకాయిల్లో రూ.20 వేల కోట్లను చెల్లించింది. దీని ద్వారా నిలిచిపోయిన ఆర్థిక కార్యకలాపాలను, కాంట్రాక్టర్లు, సరఫరాదారుల, ఉద్యోగుల మధ్య విశ్వాసం పునరుద్ధరించబడింది.రాష్ట్రానికి వీలైనన్ని ఎక్కువ పెట్టుబడులు తీసుకురావాలి, ఎగుమతులు పెరగాలి, ప్రజల జీవన ప్రమాణాలు పెరిగే రాష్ట్ర ఆర్థిక వ్యవస్థ కూడా కుదుటపడుతుందనే భావనతో ప్రభుత్వం ముందుకు సాగుతుంది. జగన్ రెడ్డి రాష్ట్రాన్ని అప్పులపై ఆధారపడే పరిస్థితి తీసుకురాగా.. నేడు రాష్ట్రం అప్పుల పై కాకుండా అభివృద్ధి, ఆదాయాల పై ఆధారపడే స్థితికి చంద్రబాబు తీసుకువస్తున్నారని తెలియజేశారు.

# మున్సిపల్ ట్రాక్టరుని ఢీకొన్న ఆర్టీసీ బస్సు

- ఇరువురికి స్వల్ప గాయాలు : తప్పిన ముప్పు




బి.కొత్తకోట మార్చు 9 మనం న్యూస్ : తంబళ్లపల్లె నియోజకవర్గం,బి.కొత్తకోట పట్టణం నుండి సోమవారం సాయంత్రం 4:45 గంటలకు కొత్త ఉడియకి 30 మంది విద్యార్థులు,6 మంది ప్రయాణికులతో బయలుదేరిన ఆర్టీసీ బస్సు (ఏపీ 21జెడ్ 0349) దేగానిపల్లి దాటిన తర్వాత తన ఎదురుగా వెళ్తున్న బి.కొత్తకోట నగర పంచాయతీ చెత్తను తీసుకొని వెళ్తున్న ట్రాక్టరుని బస్సు డ్రైవర్ దారి ఇవ్వమని హారన్ కొట్టగా ట్రాక్టర్ డ్రైవర్ రామాంజనేయులు బస్సుకు దారి ఇవ్వడానికి రోడ్డుకు ఎడం వైపుకు రావడంతో బస్సు ముందుకు వెళ్ళింది..రోడ్డుకు ఎడమవైపుకు వెళ్లిన ట్రాక్టర్ డ్రైవర్ వెంటనే కుడివైపుకు రావడంతో బస్సు డ్రైవరు ట్రాక్టరుని తప్పించే క్రమంలో రోడ్డు కుడివైపున ఉన్న సుమారు మూడుఅడుగుల లోతు ఉన్న కాలువలో బస్సును దింపడం జరిగింది.ఈ ప్రమాదంలో కోనప్ప (50),విద్యార్థులు శశాంక్ (9),వర్షిణి (10),జస్వంత్ (10) కొత్త ఉడియం గాయపడ్డారు.ముగ్గురు విద్యార్థులలో వర్షిణి,జస్వంత్ లకు స్వల్పగాయాలయ్యాయి.శశాంక్ అనే విద్యార్థికి కుడికాలు ఫ్రాక్చర్ కావడంతో సదరు విద్యార్థిని మదనపల్లి ప్రభుత్వ ఆసుపత్రికి వైద్యం కోసం తరలించారు.ప్రయాణికుడు కోనప్పకు కూడా కుడికాలు ఫ్రాక్చర్ అవడంతో ఆయనను మదనపల్లి ప్రభుత్వ ఆసుపత్రికి తీసుకొని వెళ్లారు.ఇద్దరు విద్యార్థులు స్వల్ప గాయాలతో బి.కొత్తకోట సీ.హెచ్.సి నందు చికిత్స అందిస్తున్నారు.ఇదిలా ఉండగా బి.కొత్తకోట నగర పంచాయతీలో ఔట్సోర్సింగ్ కింద డ్రైవర్లు లేకపోవడం నగర పంచాయతీ పారిశుద్ధ్య కార్మికునే డ్రైవర్లుగా పంపుతున్నారు.స్వీపర్లను వాటర్ మాన్ లాగా నియమించడం ఎవరి ఇష్టానుసారంగా పరిపాలన సాగుతోందని పట్టణ ప్రజలు విమర్శిస్తున్నారు.అనుభవం లేని వారిని డ్రైవర్లుగా పంపడం వల్లే ప్రమాదాలు జరుగుతున్నాయని ఆరోపించారు.అధికారుల ఇష్టానుసారంగా వ్యవహరించడం,ముఖ్యంగా కోరం లేకపోవడం స్థానిక ఎన్నికలు జరుగకపోవడం కూడా కారణమని పలువురు ప్రజలు బహిరంగంగా విమర్శిస్తున్నారు.

# తెలుగు మహిళల సందడి

- తిరుపతి ఇన్చార్జి మాజీ ఎమ్మెల్యే సుగుణమ్మ
- మాజీ ఎంపీ పార్లమెంట్ అధ్యక్షులు పొనబాగలక్ష్మి.
- తెలుగు మహిళలకు తెలుగు తమ్ముళ్ల సన్మానం





తిరుపతి మార్చి 9 మనం న్యూస్ : ప్రపంచ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకొని తిరుపతి తెలుగుదేశం పార్టీ మహిళా నాయకులు కట్ చేసి మహిళా నాయకులను సన్మానించి మాజీ ఎమ్మెల్యే సుగుణమ్మ నివాసం వద్ద తెలుగు మహిళలు సందడి చేశారు. అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా తిరుపతిలో మహిళలతో ప్రత్యేక కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో తిరుపతి ఇంచార్జి, ఏపీజీ &బిసి చైర్మన్మ, తిరుపతి మాజీ ఎమ్మెల్యే మన్నూరు సుగుణమ్మ తిరుపతి పార్లమెంట్ అధ్యక్షులు పనబాక లక్ష్మి పాల్గొని మహిళలకు శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు మహిళల అభివృద్ధి, సంక్షేమం కోసం అనేక పథకాలు అమలు చేస్తున్నారని పేర్కొన్నారు. మహిళలు అన్ని రంగాల్లో ముందుకు వచ్చి సమాజ అభివృద్ధికి తోడ్పడాలని పిలుపునిచ్చారు. ప్రపంచ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకుని తిరుపతి తెలుగుదేశం పార్టీ మహిళా నాయకురాళ్ళను తెలుగు తమ్ముళ్లు రాష్ట్ర అధికార ప్రతినిధి డాక్టర్ కోడూరు బాలసుబ్రమణ్యం ఆధ్వర్యంలో తెలుగు మహిళలను దృశ్యాలు వాళ్ళతో సన్మానించి పుష్పవిచ్చారు అందించి శుభాకాంక్షలు తెలిపారు.. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ తిరుపతి ఇంచార్జ్ మన్నూరు సుగుణమ్మ, తిరుపతి పార్లమెంట్ అధ్యక్షురాలు పనబాక లక్ష్మి , రాష్ట్ర మహిళా నాయకురాలు వెంకట పుష్పావతి యాదవ్ , పార్లమెంటు కార్యదర్శి రేవతి తదితరులకు టిడిపి నాయకులు కోడూరు బాలసుబ్రమణ్యం బుల్లెట్ రమణ తదితరులు దృశ్యాలువాలతో సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమంలో నగర మహిళా అధ్యక్షులు బ్యాంకు శాంతమ్మ , పార్లమెంట్రే సెక్రటరీ రేవతి , హేమావతి,అనిత, సరోజమ్మ, భారతి, సుబ్బలక్ష్మి, సూర్యకుమారి, సుజాత, లక్ష్మి,లత, జుబేధ, వైష్ణవి, రజిని, మీనమ్మ, తరుణ,శ్రవంతి, హేమలత, మల్లిక, యశోద,మంజుల మరియు ముఖ్య నాయకులు పాల్గొన్నారు



# సిమ్స్ కార్మికుల పోరాటానికి ఆర్ . పి.ఐ.మద్దతు .

తిరుపతి మార్చి 9 మనం న్యూస్ : శ్రీ వెంకటేశ్వర వైద్య విజ్ఞాన సంస్థ వద్ద సిమ్స్ కార్మికులు ఎనిమిది రోజులుగా తమ న్యాయమైన డిమాండ్ల ను పరిష్కరించాలని నిర్వహిస్తున్న రిలే నిరాహార దీక్షకు రిపబ్లికన్ పార్టీ ఆఫ్ ఇండియా దక్షిణ భారత అధ్యక్షులు పి.అంజయ్య ఒక ప్రకటన ద్వారా సంపూర్ణ మద్దతును తెలియజేస్తు న్నాని తెలిపారు . ఎనిమిది వందల మంది కార్మికులు సిమ్స్ హాస్పిటల్ కి వస్తున్న పేషెంట్లు చేరినప్పటి నుండి కోలుకొని ఆరోగ్యంగా తిరిగి వెళ్లే వరకు కంటికి రెప్పలా చూసుకుంటూ సేవలందిస్తున్నారు, సిమ్స్ కార్మికులకు ఆది నుండి కూడా న్యాయమైన డిమాండ్లను పరిష్కరించడంలో సిమ్స్ యాజమాన్యం తీరిన అన్యాయం చేస్తూనే ఉన్నది.తిరుమల తిరుపతి దేవస్థానంలో సిమ్స్ ను విలీనం చేసుకున్న తర్వాత కూడా కార్మికులకు కనీస వేతనాలు ఇవ్వడంలో జాప్యం చేస్తున్నది, సిమ్స్ లాంటి సూపర్ వైద్య సంస్థల్లో దళితులు, మహిళలు అధిక సంఖ్యలో పనిచేస్తున్న కార్మికుల పట్ల టిటిడి యాజమాన్యం వివక్షత సూపడం అత్యంత బాధాకరం . టీటీడీ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ మరియు జాయింట్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ కలుగజేసుకొని సిమ్స్ సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్ కి వస్తున్న రోగులకు ఎలాంటి ఇబ్బంది కలిగించకుండా ఉండడానికి తక్షణం బాయ్స్ చేస్తున్న పోరాటాన్ని గుర్తించి సమస్య పరిష్కారం కోసం తగు చర్యలు చేపట్టాలని రిపబ్లికన్ పార్టీ ఆఫ్ ఇండియా ద్వారా కోరుతున్నానని తెలిపారు



## శ్రీ మృత్యుంజయ స్వామివారికి పంచామృతాభిషేకంతో ప్రత్యేక సేవలు

శ్రీకాళహస్తి, మార్చి 9,మనం న్యూస్: ప్రముఖ పుణ్యక్షేత్రమైన దక్షిణ కాశీగా పేరుగాంచిన శ్రీ జ్ఞాన ప్రసూనాంబ సమేత వాయు లింగేశ్వరుని ఆలయ ఆవరణంలో గల మృత్యుంజయ స్వామికి సోమవారాన్ని పురస్కరించుకొని వేద పండితులు కరుణ గురుకు ల్ ఆధ్వర్యంలో అభిషేకం శాస్త్రోక్తంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో స్వామివారిని విభూది, కుంకుమ,గంధము,నారికేల, జలము,తేనే, పంచామృతాలతో అభిషేకించారు.తదుపరి స్వామి వారిని వివిధ పుష్పాలతో సుందరంగా అలంకరించారు.స్వామి వారు అత్యంత ఆకర్షితుడై భక్తులకు దర్శనమిచ్చారు.ఈ కార్యక్రమంలో ఆలయ అధికారులు పుర ప్రజలు పాల్గొని స్వామివారిని దర్శించుకున్నారు.

## అవిలాల చెరువులో శ్రీకృష్ణదేవరాయల విగ్రహం ఏర్పాటు చేయాలి

- టీటీడీ నిధులతో విగ్రహ ఏర్పాటు చేయాలని చైర్మన్ బి ఆర్ నాయుడు కి విజ్ఞప్తి
- డాక్టర్ శివశంకర్ దుబ్బిశెట్టి విజ్ఞప్తి



తిరుపతి ప్రెస్ క్లబ్ మార్చ్ 9 మనం న్యూస్ : ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు చెరువులను పునరుద్ధరించి సుందరీకరించేందుకు చర్యలు తీసుకోవాలని యోచించడం ఎంతో అభినందనీయమని సోమవారం తిరుపతి ప్రెస్ క్లబ్ లో జరిగిన విలేకరుల సమావేశంలో డాక్టర్ శివ శంకర్ దుబ్బిశెట్టి చెప్పారు. సుమారు201.62 ఎకరాల విస్తీర్ణంలో ఉన్న అవిలాల చెరువును సుందరీకరించి, భవిష్యత్తు తరాలకు గుర్తుండే విధంగా అవిలాల చెరువులో శ్రీకృష్ణదేవరాయల విగ్రహాన్ని ఏర్పాటు చేయాలని కోరారు. ఈ విగ్రహానికి అయ్యే ఖర్చు పూర్తిగా టీటీడీ నిధులతో ఏర్పాటు చేయాలని,టీటీడీ చైర్మన్ బి ఆర్ నాయుడు కి విజ్ఞప్తి చేస్తున్నామని చెప్పారు.ప్రపంచ దేశాల నుండి తిరుమలకు వచ్చే భక్తులకు ఒక రకమైన పర్యాటక కేంద్రంగా, తిరుపతి ప్రజలకు ఆకర్షణీయంగా ఉంటాదని పేర్కొన్నారు.చెరువులు తిరుపతి నగరపు పర్యావరణాన్ని,నగర పర్యావరణ సమతుల్యాన్ని కాపాడటంలో ముఖ్య పాత్ర వహిస్తున్నాయని,చెరువులు అక్రమణాల కారణంగా జలవనురులు పూర్తిగా కనుమరుగయ్యే లోపల వాటిని రక్షించేందుకు ముఖ్యమంత్రి,సంబంధిత ప్రభుత్వాధికారులు తక్షణం చర్యలు తీసుకోవాలని కోరారు.హైదరాబాదులోని బుద్ధుని విగ్రహం తరహాలో విగ్రహం ఏర్పాటు చేస్తే పర్యాటక కేంద్రంగా నే కాకుండా,తిరుపతి చుట్టుపక్కల ప్రజలకు ఎంతో అహల్లాదాన్ని ఇస్తుందని అన్నారు.

## దిగువపల్లి పంచాయతీవేలంపాట ద్వారా రూ 31.60 లక్షల ఆదాయం



చౌడేపల్లి మార్చి 9 మనం న్యూస్: మండలంలోని దిగువపల్లి పంచాయతీలో గల వనరుల కు నిర్వహించిన వేలంపాట ద్వారా రూ 31.60 లక్షలు ఆదాయంగా సమకూరినట్లు మదనపల్లి డిఎల్పిఓ నాగరాజా తెలిపారు దిగువపల్లి సచివాలయంలో సర్పంచ్ సోనీ అధ్యక్షతన నిర్వహించిన వేలం పాటలలో పంచాయతీ పరిధిలో సంవత్సర కాలం పాటు కోళ్ల దుకాణాన్ని నిర్వహించుకునే హక్కు గాను జరిగిన వేలంపాటలో సోము రూ 30 లక్షలు హెచ్చుగా పాడి పాట దక్కించుకున్నారన్నారు అదేవిధంగా సంవత్సర కాలం పాటు ఐస్ క్రీమ్ విక్రయించుకునే హక్కు గాను రూ 1.60 లక్షలు ఆదాయంగా సమకూరిందని ఆయన వివరించారు వేలంపాటలో పోటాపోటీగా జరిగింది గత సంవత్సరంతో పోలిస్తే ఈ సంవత్సరం పంచాయతీకి దాదాపు రూ 18 లక్షల అదనంగా ఆదాయం వచ్చినట్లు ఆయన తెలిపారు గతేడాది ఇదే వేలంపాట ద్వారా రూ 12.05 లక్షలు ఆదాయం రాగా ప్రస్తుతం జరిగిన వేలం పాటలో అంతకు రెండింతలు వచ్చినట్లుగా ఆయన వివరించారు ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి పవన్ సిబ్బంది సచివాలయ అధికారులు స్థానికులు పాల్గొన్నారు

## చౌడేపల్లి మేజర్ పంచాయతీ లో104 వాహనాన్ని తనిఖీ

- జిల్లా మేనేజర్ వేణుగోపాల్




చౌడపల్లి మార్చ్ 9 మనం న్యూస్: చౌడేపల్లి పరిధిలో గోసుల కురపల్లిలో సేవలు అందిస్తున్న 104 వాహనాన్ని జిల్లా మేనేజర్ వేణుగోపాల్ తనిఖీ చేశారు వాహనం యొక్క కండిషన్ను అదేవిధంగా పారిసిద్దని పరిశీలించారు వీటితోపాటు రోగులకు ఇస్తున్న సేవలను అడిగి తెలుసుకున్నారు మరిన్ని వైద్య సదుపాయాలు కల్పించేలా ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని రోగులకు ఆయన వివరించారు అనంతరం 104 వాహనంలోని పలు రికార్డులను తనిఖీ చేసి సంతృప్తిని వ్యక్తం చేశారు ఈ కార్యక్రమంలో మండల వైద్యాధికారి మోనా వాహన డ్రైవర్ దేవరాజ్ డిఇఓ అపర్ణ ఎంహెచ్పి మమత ఆశ కార్యకర్త రాదా అనిత రుక్మిణి తదితరులు పాల్గొన్నారు

## వేరుశనగ పంటలకు సస్యరక్షణ లు చేపడితే అధిక దిగుబడులు సాధ్యం: ఏడి సుబ్రహ్మణ్యం



పిచ్చాటూరు మార్చి 9 మనం న్యూస్ :వేరుశనగ పంటలో సమగ్ర సస్యరక్షణ పద్ధతులను పాటిస్తే అధిక దిగుబడులు సాధించవచ్చు అని సత్యవేడు వ్యవసాయ శాఖ సహాయ సంచాలకులు సుబ్రమణ్యం తెలిపారు. సోమవారం మండలంలోని సిద్దిరాజు కండ్రిగ, పులిగుండ్రం రైతు సేవా కేంద్రాల్లో వాల్యూ చైన్ క్లస్టర్ వేరుశనగ పంటపై ఒకరోజు శిక్షణా కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వేరుశనగ పంటలో రసం పీల్చే పురుగులు లద్దె పురుగులు నివారించడానికి లింగాకర్షణ బుట్టలు ఎకరానికి 10 చొప్పున పెట్టుకోవాలన్నారు. అలాగే వ్యాప కషాయాన్ని ఫైవ్ ఎంఎల్ ఒక లీటర్ నీటిలో కలిపి పిచికారి చేస్తే పురుగులను నిరోధించవచ్చన్నారు. వేరు శనగ లో సూక్ష్మ పోషకాలు తక్కువగా ఉండటం వలన జిలేటేడ్ జింక్ సల్ఫేట్ 100 గ్రాములు ఎకరానికి రెండు వందల లీటర్ నీటిలో కలిపి పిచికారి చేసుకోవాలన్నారు. పంట వేసిన 45 రోజుల తర్వాత ఎకరాకు 200 కేజీలు జిప్సం వేసుకుంటే 15% తిరుగుబడి పెరుగుతుందన్నారు. కార్యక్రమంలో వ్యవసాయ అధికారి సంజీవరెడ్డి కెవికె శాస్త్రవేత్త రామ్ కుమార్, మాజీ సర్పంచ్ జ్యోతిరాజు తదితరులు పాల్గొన్నారు.

## శాంతిపురం లో ఆకస్మిక తనిఖీ నిర్వహించిన ఏపీ ఫుడ్ కమిషనర్



శాంతిపురం మండలం మార్చి 9 మనం న్యూస్ : ఏపీ ఫుడ్ కమిషనర్ విజయ ప్రతాప్ రెడ్డి శాంతిపురం మండలంలోని జడ్పీ హైస్కూల్ శాంతిపురం,ఏపీ బాలయోగి గురుకులం, కేజీబీవీ కడపల్లి, ఏపీ మోడల్ స్కూల్ తుమ్మిసి, ఎంపీపీ స్కూల్ బడుగు మాకులపల్లి పాఠశాలల్లో ఆకస్మిక తనిఖీలు నిర్వహించారు.విద్యార్థులకు అందిస్తున్న మధ్యాహ్న భోజనాన్ని పరిశీలించి,మెనూ ప్రకారం పోషకాహారం నాణ్యమైన భోజనం అందించాలని అధికారులకు సూచించారు.ఈ సందర్భంగా విద్యార్థులతో మాట్లాడుతూ భోజనాల నాణ్యత గురించి అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా అధికారులకు పలు సూచనలు చేశారు.విద్యార్థుల ఆరోగ్యం పోషకాహారం పట్ల ప్రభుత్వం ప్రత్యేక శ్రద్ధ చూపుతుందని అధికారులు కూడా అశ్రద్ధ చేయకుండా పిల్లలకు నాణ్యమైన భోయ అందించే విధంగా చూడాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో ఎంఈఓ చంద్రమ్మ పలువురు అధికారులు పాల్గొన్నారు.

## 125 రోజుల పనిదినాల లక్ష్యంతో రూపొందించిన ప్రత్యేక పోస్టర్ ఆవిష్కరించారు



(చిత్తూరు, మార్చి 9,మనం న్యూస్):గ్రామీణ ప్రాంతాల్లో ఉపాధి అవకాశాలను మరింతగా విస్తరించేందుకు ప్రభుత్వం అమలు చేస్తున్న VB-G RAM G చట్టం పరిధిలో 125 రోజుల పనిదినాల లక్ష్యంతో రూపొందించిన ప్రత్యేక పోస్టర్‌ను చిత్తూరు జిల్లా కలెక్టర్గారు సోమవారం ఆవిష్కరించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ గ్రామీణ కార్మికులకు స్థిరమైన ఉపాధి కల్పించడం, గ్రామాల అభివృద్ధికి తోడ్పడడం ఈ కార్యక్రమం ముఖ్య ఉద్దేశ్యమని తెలిపారు. 125 రోజుల పనిదినాల అమలు ద్వారా గ్రామీణ కుటుంబాలకు మరింత ఆదాయం లభించే అవకాశం ఉంటుందని పేర్కొన్నారు. అలాగే అధికారులు, సిబ్బంది ఈ పథకాన్ని సమర్థవంతంగా అమలు చేయాలని, గ్రామస్థులకు పూర్తి అవగాహన కల్పించాలని సూచించారు. గ్రామ పంచాయతీ స్థాయి లో పోస్టర్లు ప్రదర్శించి ప్రజలకు సమాచారం చేరవేయాలని కూడా ఆదేశించారు.ఈ కార్యక్రమంలో సంబంధిత శాఖ అధికారులు, మరియు ఇతర ప్రతినిధులు పాల్గొన్నారు.

## మండలం లో ఘనంగా అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలు



శాంతిపురం మండలం మార్చి 9 మనం న్యూస్:సోమవారం శాంతీపురం మండల పరిషత్తు కార్యాలయం లో నందు అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించడమైనది.ఈ కార్యక్రమంలో పాల్గొన్న ఎంపీడీవో ఏపీ ఆర్ కుమార్ మాట్లాడుతూ మహిళలు తల్లిగా, చెల్లిగా, అత్తగా, కోడలుగా, కూతురిగా వివిధ రూపంలో తమ కర్తవ్యాన్ని నిర్వర్తిస్తున్నారని, నేడు మహిళలు ఇంటికే పరిమితం కాకుండా, పురుషులతో సమానంగా అంతరిక్షం నుండి రక్షణ రంగం వరకు, వ్యాపారం నుండి రాజకీయాల వరకు రాణిస్తున్నారని. అంతేగాక మహిళలు విద్య ద్వారా మరింత స్థాయికి ఎదగాలని ఆకాంక్షించారు. ప్రతి ఒక్కరు మహిళల పట్ల గౌరవంగా వ్యవహరించాలని, వారి హక్కులను కాపాడాలని ఎంపీడీవో కోరారు. లింగ వివక్ష లేని సమాజం వైపు అడుగులు వేయాలని, రాజకీయాలు, ఉద్యోగాలు వ్యాపారాల్లో మహిళలు చురుకుగా రాణిస్తేనే మహిళా దినోత్సవము యొక్క ఉద్దేశ్యము నెరవేరుతుందని ఎంపీడీఓ అన్నారు.ఈ కార్యక్రమంలో డిప్యూటీ ఎంపీడీవో ఈశ్వరన్న, ఏ ఈ ఆర్డబ్ల్యూఎస్ మనోజ్ఞ,ఏపిఎం శ్రీనివాసులు,ఏ పీ ఓ చిన్నరెడ్డమ్మ మండల మహిళా సిబ్బంది, మహిళా పంచాయతీ అభివృద్ధి అధికారులు ఇతర మహిళలు పాల్గొన్నారు.

## భగవద్గీతరోజు పటించే అలవాటు చేసుకోవాలి.

- న్యాయం ధర్మం పాటించాలి.సర్వేశానంద.



పీలేరు మార్చి 9 మనం న్యూస్: పీలేరు చిన్నయ్య మిషన్ కృష్ణానంద స్వామి ఆధ్వర్యంలో వారం రోజులు జరిగే జ్ఞాన యజ్ఞంలో భాగంగా సోమవారం సాయంత్రం స్వామివారికి పూర్ణకుంభముతో స్వాగతం పలికి జ్యోతి ప్రజ్వలన చేయించారు. అనంతరం భక్తులను ఉద్దేశించి భగవద్గీతలోని ఆత్మ సమయమయోగం శ్లోకాలు వివరనాత్మకంగా వివరించారు హైదరాబాదుకు చెందిన చిన్మయ మిషన్ పూజ్య స్వామి సర్వేశానందచే సాయంత్రం భగవద్గీతలోని ఆత్మసంయమయోగం ఉదయం కఠోపనిషత్తు వారం రోజులపాటు జ్ఞాన యజ్ఞం జరుగుతుందని కార్యనిర్వాహకులు డాక్టర్ మల్లికార్జున, సుధీర్, వెంకటనాధ గుప్తా చిన్మయ మిషన్ కమిటీ సభ్యులు తెలిపారు.

## విశ్వంలో మహిళా దినోత్సవం



కురబలకోట , మార్చి 9, మనం న్యూస్ : మహిళల సాధికారత, సమాన హక్కులు, సమాజ అభివృద్ధిలో మహిళల పాత్రను గుర్తుచేసుకుంటూ విశ్వం ఇంజనీరింగ్ కాలేజ్ నందు అంతరాతీయ మహిళా దినోత్సవం కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ముఖ్య అతిథిగా విశ్వం మేనేజ్మెంట్ ఎం ప్రభాకర్ రెడ్డి మాట్లాడుతూ మహిళలు ప్రతిం రంగంలోనూ ముందుకు సాగుతూ సమాజానికి ఆదర్శంగా నిలుస్తున్నారని తెలిపారు. మహిళాభివృద్ధి లేకుండా దేశ అభివృద్ధి సాధ్యం కాదన్నారు. మహిళలకు విద్య, ఆరోగ్యం, భద్రత కల్పించడం సమాజం బాధ్యత అని అన్నారు. ప్రిన్సిపల్ డాక్టర్ డి రమణారెడ్డి వైస్ ప్రిన్సిపల్ టి గౌస్ బాషా పాల్గొన్నారు

## ఘనంగా అంతర్జాతీయ మహిళా దినోత్సవ సంబరాలు




పిచాటురు మార్చి 9 మనం న్యూస్ : పిచ్చాటూరు మండల విద్యాశాఖ కార్యాలయంలో సోమవారం మండల విద్యాశాఖ అధికారి హేమమాలిని ఆధ్వర్యంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవం ఘనంగా నిర్వహించారు ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ అంతర్జాతీయ మహిళా ఉద్యమానికి 200 సంవత్సరాల పోరాట చరిత్ర ఉందని, అనేక పోరాటాల ద్వారా మహిళలు, మహిళా ఉద్యోగులు, తమ హక్కులను సాధించుకున్నారని ,మహిళలు వంటింటికి మాత్రమే పరిమితం కాకుండా అన్ని రంగాల్లో ముందున్నారు ఈ కార్యక్రమంలో యుగంధర్ రాజు , ముని స్వామి ,వెంకట్ రమణ ,మదన్ , బాలాజీ , గురు ప్రసాద్ ,శివప్రసాద్, ,మణికంఠ , శ్రీధర్, తదితరు ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## ఇన్కమ్ టాక్స్ రిటర్న్ సకాలంలో సమర్పించాలి

- ఆదాయపు పన్నుశాఖ అధికారి మహమ్మద్ ఫారూఖ్






బి.కొత్తకోట మార్చు 9 మనం న్యూస్ : ఆదాయపు పన్ను శాఖ అధికారి మహమ్మద్ ఫారూఖ్ ఆధ్వర్యములో సోమవారం బి.కొత్తకోట పట్టణంలోని చిన్న సత్రం నందు ఔట్రీచ్ కార్యక్రమం నిర్వహించబడింది.ఈ సందర్భంగా మహమ్మద్ ఫారూఖ్ మాట్లాడుతూ నిర్ణిత సమయంలో అడ్వాన్స్ టాక్స్ చెల్లించడం వలన సెక్షన్ 234బి,234సి ప్రకారం వడ్డీ ఉండదని తెలిపారు.అలాగే ఏఐఎస్ పోర్టల్ వినియోగం గురించి తెలిపారు.ఆదాయము కలిగి ఉండి కూడా ఇన్కమ్ టాక్స్ రిటర్న్ దాఖలు చేయకపోవడం వల్ల కలిగే నష్టాల గురించి వివరించారు.ఈ కార్యక్రమంలో బి.కొత్తకోట ఛాంబర్ అఫ్ కామర్స్ ప్రెసిడెంట్ జితేందర్,వైస్ - ప్రెసిడెంట్ వెంకట్ రెడ్డి,ట్రేడ్ అసోసియేషన్ సభ్యులు,ఇన్కమ్ టాక్స్ ఇన్స్పెక్టర్ సూర్య బాబు నాయక్ మరియు సిబ్బంది పాల్గొన్నారు.

## విద్యార్థులకు మెనూ ప్రకారం ఆహారం అందించాలి

- రాష్ట్ర ఫుడ్ కార్పొరేషన్ చైర్మన్ ప్రతాపరెడ్డి



వి.కోట, మార్చి 9 మనం న్యూస్: ప్రభుత్వం నిర్దేశించిన మేరకు సాంఘిక సంక్షేమ వసతి గృహాలతో పాటు మధ్యాహ్న భోజన పథకంలో మెనూ ప్రకారం విద్యార్థులకు ఆహారమందించాలని రాష్ట్ర ఫుడ్ కార్పొరేషన్ చైర్మన్ ప్రతాపరెడ్డి సిబ్బందిని ఆదేశించారు.మండల కేంద్రం లోని బాలుర ఉన్నత పాఠశాల తో పాటు,సాంఘిక సంక్షేమ వసతి గృహాన్ని సోమవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు.ఈ సందర్భంగా విద్యార్థులకు అందిస్తున్న భోజనాలు ఇతర సదుపాయాలు సరిగ్గా ఉన్నాయా అంటూ విద్యార్థులను నేరుగా అడిగి తెలుసుకున్నారు.ముఖ్యంగా సాంఘిక సంక్షేమ వసతి గృహంలో విద్యార్థులకు అందుకున్న వసతులపై ఆరాతీసి వార్డెన్ వ్యక్తిగత పద్ధతులపై ఫిర్యాదులు రావడంతో వారికి సోకాస్ నోటీసులు అందిస్తున్నట్లు తెలిపారు.విద్యార్థులు తల్లిదండ్రులను మరిపించే విధంగా వసతి గృహాల సిబ్బంది నడుచుకోవాలని ఆదేశించారు. అంగన్వాడీలకు వచ్చే చిన్నపిల్లలు, పరిధిలోని గర్భవతులు,బిడ్డ తల్లులకు ప్రభుత్వం అందించే పౌష్టికాహారం సక్రమంగా అదేవిధంగా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు.

## రైతులకు పంట రుణాలు, ఇన్సూరెన్స్ పై అవగాహన సమావేశం



తొట్టంబేడు, మార్చి 9, మనం న్యూస్: తొట్టంబేడు మండలంలోని తంగేళ్లపాలెం ప్రైమరీ అగ్రికల్చరల్ కోపరేటివ్ సొసైటీ కార్యాలయంలో సోమవారం బ్యాంకు ఎఫ్ ఎల్ సీ (FLC) సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా రైతులకు పంట రుణాలు, ఇన్సూరెన్స్ పథకాలు, డిపాజిట్ల గురించి వివరించారు.ఈ కార్యక్రమంలో సొసైటీ అధ్యక్షుడు బి. భాస్కర్, డీసీసీ బ్యాంక్ సూపర్వైజర్లు మురళీ మోహన్ కృష్ణ, టి. శరత్ కుమార్, సంఘ ముఖ్య కార్యనిర్వహణ అధికారి పి. చిరంజీవి రెడ్డి పాల్గొని రైతులకు వివిధ బ్యాంకింగ్ సేవలపై అవగాహన కల్పించారు.ఈ సమావేశంలో సిబ్బంది మరియు రైతులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

## సుబ్రహ్మణ్య స్వామి దేవస్థానం మాజీచైర్మన్ కేశవరెడ్డి ప్రత్యేక అలంకరణ అభిషేకం



కార్వేటినగరం. మార్చి 9. మనం న్యూస్:కార్వేటి నగరంలో కుమార గిరి పై వెలసి ఉన్న శ్రీశ్రీశ్రీ వల్లి దేవసేన సమేత శ్రీ సుబ్రహ్మణ్య స్వామి వారి షష్టి సందర్భంగా (09/03/2026) ప్రత్యేక అభిషేకాలంకరణ జరిగినది. ఈరోజు ఉభయ దాతలైన శ్రీమతి శ్రీ చంద్రవతమ్మ కేశవ రెడ్డి, వారి కుమారుడు దీపక్ రెడ్డి గారికి మరియు వారి కుటుంబ సభ్యులకు, వారి బంధుమిత్రులకు ఆ స్వామివారి కరుణాకటాక్షాలు కలగాలని ప్రార్థిస్తూ...ఆయురారోగ్య ఐశ్వర్య ప్రదాత అయిన స్వామి వారి దర్శనం పాప వినాశనం, పరమ శుభప్రదం.పునర్దర్శన ప్రాప్తిరస్తు.వేల్ మురుగన్ కు హరో హర చైర్మన్ మరియు ఆలయ కమిటీ శ్రీ సుబ్రహ్మణ్య స్వామి దేవస్థానం, కార్వేటినగరం.

## పాణ్యం శ్రీనివాసశర్మ రచించిన పంచాంగాన్ని ఆంధ్రప్రదేశ్ రవాణా శాఖ మాత్యులు మంత్రి రామ్ ప్రసాద్ రెడ్డి, కలెక్టర్, ఎమ్మెల్యే ద్వార ఆవిష్కరణ.



బంగారుపాలెం మార్చ్ 9. మనం న్యూస్: చిత్తూరు జిల్లా, పూతలపట్టు నియోజకవర్గం బంగారుపాలెం మండలం మొగిలి గ్రామంలో ఉన్న పురోహితులు పంచాంగ కర్త డాక్టర్ పాణ్యం శ్రీనివాస్ శర్మ రచించిన 2026-27 వ నూతన పరాభవ నామ సంవత్సర నూతన పంచాంగమును సోమవారం చిత్తూరు జిల్లా కలెక్టర్ కార్యాలయంలో ఆంధ్రప్రదేశ్ రవాణా శాఖ మంత్రి రాంప్రసాద్ రెడ్డి, కలెక్టర్ సుమిత్ కుమార్, చిత్తూరు ఎమ్మెల్యే గురజాల జగన్మోహన్ వారి చేతుల మీదుగా పంచాంగం ఆవిష్కరణ జరిగింది. అఖిలభారత పురోహితులు సంఘ అధ్యక్షులు పాణ్యం శ్రీనివాస శర్మ, ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర రవాణా శాఖ మంత్రి రాంప్రసాద్ రెడ్డిని జిల్లా కలెక్టర్ సమిత్ కుమార్ ను గురజాల జగన్మోహన్ ను దుస్సాలవాలతో సత్కరించిన అనంతరం ఆశీర్వచనాలు, తీర్థప్రసాదాలను అందించి ఆయురారోగ్యాలతో అష్టైశ్వర్యాలతో ఉండాలని దీవించారు.ఈ కార్యక్రమం జిల్లా కలెక్టర్ కార్యాలయంలో జరగడం సంతోషంగా ఉందని పాణ్యం శ్రీనివాస్ శర్మ తెలిపారు. కార్యక్రమంలో మొగిలి శ్రీనివాస శర్మతో పాటు పలువురు పాల్గొన్నారు

## వాయులింగేశ్వరుని దర్శించుకున్న తెలంగాణ డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క



శ్రీకాళహస్తి, మార్చి 9,మనం న్యూస్: ప్రముఖ పుణ్యక్షేత్రమైన దక్షిణ కాశీగా పేరుగాంచిన శ్రీ జ్ఞాన ప్రసూనాంబ సమేత వాయు లింగేశ్వరున్ని తెలంగాణ రాష్ట్ర డిప్యూటీ చీఫ్ మినిస్టర్ భట్టి విక్రమార్క కుటుంబ సమేతంగా సోమవారం దర్శించుకున్నారు.ఈ సందర్భంగా ఆలయ కార్యనిర్వహణాధికారి బి.కే. వెంకటేశులు వారిని సాదరంగా స్వాగతించి స్వామివారి అంతరాల దర్శనం మరియు వేద ఆశీర్వచనం ఏర్పాటు చేశారు.ఈ కార్యక్రమంలో ఆలయ ట్రస్ట్ బోర్డు సభ్యులు పగడాల మురళి, డీఈఓ ఎన్.ఆర్. కృష్ణారెడ్డి, ఏఈఓ విద్యాసాగర్ రెడ్డి, ప్రోటోకాల్ ఏఈఓ విద్యాసాగర్ రెడ్డి, ఏపీఆర్ఓ రవి తదితరులు పాల్గొన్నారు.

## ముస్లింల సమస్యపై చర్చించిన ప్రభుత్వ సర్ ఖాజీ సాహెబ్



కార్వేటి నగరం. మార్చ్ 9. మనం న్యూస్..కార్వేటి నగరంసబ్ ఇన్ స్పెక్టర్ గారిని కలిసిన గవర్నమెంట్ సర్ ఖాజీ సాహెబ్ (ముస్లింల సమస్యలపై చర్చ )గవర్నమెంట్ సర్ ఖాజి స్థానిక సబ్ ఇన్ స్పెక్టర్ (SI) ని మర్యాదపూర్వకముగా కలిసారు. ఈ సందర్భంగా ఖాజీ ఎస్.ఐ. ని శాలువాతో సత్కరించారు ఈ భేటీలో ప్రధానంగా ముస్లింల సంక్షేమం, ప్రాంతీయ సమస్యలు మరియు శాంతిభద్రతల పరిరక్షణలో కమ్యూనిటీ సహకారం వంటి అంశాలపై చర్చించారు. పోలీసు యంత్రాంగం అందిస్తున్న సేవలకు గాను ఖాజీ పోలీసులకు ఎస్సై కి కృతజ్ఞతలు తెలియజేశారు.